
మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
ఆదివారం | 7 | జనవరి | 2018 పేజీలు : 16



రెవెన్యూ ఉద్యోగుల కాలమానిని ఆవిష్కరించిన కలెక్టర్



2 లో

ప్రజా తెలంగాణ కోసమే పోరాటం

టీఆర్ఎస్ తొత్తుల్లా పనిచేస్తున్న కలెక్టర్, ఎస్పీలు

- ఇసుక దందా కేసీఆర్ బంధువులదే
- నేరెళ్ళ ఘటనపై కేటీఆర్ మాటలు సిగ్గుచేటు
- నాన్న బాటలోనే కేటీఆర్ గారడీ మాటలు
- పాదయాత్రలో కోదండరాం, చాడ, వీరభద్రం



నేరెళ్ళ సంఘటనపై పాదయాత్ర చేస్తున్న వామపక్షలు,ప్రజసంఘాలు

సిద్దిపేట, జనవరి 6, మనం న్యూస్ ప్రతినిధిః కోరి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజారాజ్యం కనిపించడం లేదని, కుటుంబ పాలనే సాగుతున్న తరుణంలో ప్రజాతెలంగాణ కోసం ప్రతి ఒక్కరు కదలిరావాల్సిన అవసరం ఉందని తెలంగాణ జేఏసి చైర్మన్ కోదండరామ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంలు పేర్కొన్నారు. ప్రజా తెలంగాణ కోసం పోరాటం చేస్తూనే బాధితులకు అండగా నిలిచేందుకు జేఏసి, కమ్యూనిస్టు ప్రజా సంఘాలు కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్ళ సంఘటనలో తీవ్రంగా గాయపడ్డ బాధితులను పరామర్శించేందుకు, కేసీఆర్ కుటుంబ పాలన, ఇసుక మాఫియా, పోలీసుల దాడులకు నిరసనగా నిర్వహించిన పాదయాత్ర సిద్దిపేటలో ప్రారంభించారు. ముందుగా పాతబస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేరెళ్ళలో ఇసుక మాఫియా దళితులపై దాడులు చేయడమే కాకుండా థర్డ్ డిగ్రీ ప్రయోగించి, అక్రమ కేసులు బనాయించి విచక్షణా రహితంగా పోలీసులు చేసిన దాడిలో గాయపడ్డ బాధితులు ఇప్పటికీ కోలుకోలేదన్నారు. సిరిసిల్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర మంత్రి కేటీఆర్ బాధితులను పరామర్శించి తనకు సంఘటన గురించి తెలియలేదంటూ మాట్లాడడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా, భూ మాఫియా, డ్రగ్ మాఫియా రాజ్యమేలుతున్నా పట్టించుకున్నపాపాన పోయే పరిస్థితుల్లో

మిగతా 2లో....

మనం కష్టం వృథాకాదు

- కష్టపడితే పదవులు తప్పకుండా వరిస్తాయి
- రానున్న ఎన్నికల్లో బీజేపీదే అధికారం
- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రఘునందన్‌రావు

2 లో



నియామక పత్రం అందచేస్తున్న బిజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి

దుబ్బాక, జనవరి 6, మనం న్యూస్ః కార్యకర్తగా మంచి గుర్తింపు వచ్చినప్పుడే పార్టీలో ఉన్నత పదవులు పొందవచ్చని బిజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి రఘునందన్‌రావు అన్నారు. శనివారం రోజున మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌లో బిజేపి దుబ్బాక కన్వీనర్‌గా పల్లె వంశీకృష్ణగౌడ్, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్‌గా ఎస్ఎన్ చారిలకు నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీలో సేవ చేస్తే ఉన్నత పదవులు చేపట్టవచ్చన్నారు. ప్రతి కార్యకర్త భారతీయ జనతా పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన బిజేపి దుబ్బాక కన్వీనర్ పల్లె వంశీకృష్ణగౌడ్, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎస్ఎన్ చారిలు మాట్లాడుతూ మాపై నమ్మకముంచి మాకు ఈ పదవులు అప్పగించిన బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండారు లక్ష్మణ్, రాష్ట్ర అధికార ప్రతినిధి మాధవనేని రఘునందన్‌రావు, జిల్లా అధ్యక్షుడు నాయిని నరోత్తంరెడ్డి, జోనల్ ఇంచార్జ్ మురళీధర్‌గౌడ్, జిల్లా ఇంచార్జ్ పాపారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఆశయాలకు కట్టుబడి ఉండి పార్టీ గెలుపునకు తమవంతుగా కృషి చేస్తామన్నారు. ఇప్పటికే 19 రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ

'గీతం'లో ఘనంగా వీడ్కోలు సభ

- 2016-18 ఎంబీఏ విద్యార్థుల వీడ్కోలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



వివరాలు 16లో...

అంబారాన్నంటిన ఉప సభాపతి జన్మదిన వేడుకలు



- క్యాంప్ కార్యాలయంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్
- మెదక్ అభివృద్ధికి కృషి
- ఉప సభాపతి పద్మాదేవేందర్ రెడ్డి

మెదక్ , జనవరి 6 , మనం న్యూస్ , ఉప సభాపతి పద్మా దేవేందర్ రెడ్డి జన్మధినాన్ని పురస్కరించుకుని శనివారం మెదక్ క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅథితిగా పద్మా దేవేందర్ రెడ్డి హాజరై కేకును కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ జన్మదిన వేడుకలకు మెదక్ నియోజక వర్గంలోని అన్ని మండలాల నుండి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు , కార్యకర్తలు , అధికారులు జిల్లా జాయింట్ కలెక్టర్ నగేశ్ , ఆర్డీవో నగేశ్ ,జిల్లా ఇరిగేషన్ అధికారి యేసయ్య , పిఆర్ఇఇ వెంకటేశ్వర్లు తో పాటు టిఎన్‌జివో నాయకులు హజరై ఉప సభాపతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మెదక్ పట్టణంలోని జన్మదిన వేడుకలు పురస్కరించుకుని వాసు మోటర్స్ , ఆటోనగర్ యూనియప్ , షాలిమార్ ఫ్లవర్ సెంటర్ , మున్సిపల్ కార్యాలయం

మిగతా 2లో....

మనం కష్టర్జీతంవృథాకాదు

మొదటి పేజీ తరువాయి...........

పాగా వేసిందని, రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి కిసాన్‌మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట కమలాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి బాలేష్‌గౌడ్, బిజేపి మండల, నగర అధ్యక్షులు మంద అనిల్‌రెడ్డి, పడాల నరేందర్, బిజేవైయం నగర అధ్యక్షులుకిష్టంగారి రమేష్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్‌గౌడ్, మీడియా సెల్ ఇంచార్జ్ లక్ష్మణ్‌చారి, బిజేపి, బిజేవైయం నాయకులు భాస్కర్‌రెడ్డి, గవ్వల రమేష్, ఎంగారి రాజిరెడ్డి, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటినఉప సభాపతి జన్మదిన వేడుకలు

మొదటి పేజీ తరువాయి...........





గ్రంథాలయం , జెయన్ రోడ్ , రాందాస్ చౌరస్తా , 2 , 3 , 4 వార్డులలో , ఆర్టిసి డిపో , సిఎస్ఐ చర్చితో పాటు తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు హాజరై కేకును కట్ చేసి సం బరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ మెదక్ పట్టణ ప్రజలు నా జ న్మదిన వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించడంపై ఆనందం వ్యక్తం చేశారు.మెదక్ అభి వృద్ధి కోసం శాయశక్తుల కృషి చేస్తానని మెదక్ పట్టణ అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తా నని వెల్లడించారు.జన్మదిన వేడుకలలో భాగంగా రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త దాన శి భిరంలో పలువురు నాయకులు , కార్యకర్తలు స్వచ్ఛంద సంస్థల అధినేతలు రక్త ధానం చేశా రు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ ,జెడ్పిటిసి లావణ్య రెడ్డి , ఎంపిపి లక్ష్మి కిష్టయ్య , వైస్ ఎంపిపి లలిత విశ్వం , కౌ న్సిలర్లు మాయమల్లేశం , ఆర్‌కె శ్రీను , ఐతారం నర్సింలు , మండల పార్టి అధ్యక్షులు అంజా గౌడ్ , జయరాం రెడ్డి లతో పాటు వివిధ గ్రా మాల సర్పంచ్‌లు , ఎంపిటిసిలు ఉన్నారు.

సంస్కృతి సంప్రదాయాలు కాపాడడానికే ముగ్గుల పోటీలు

సిద్దిపేట టౌన్, జనవరి 6, మనం న్యూస్ః తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడి ముందు తరాలకు వాటిని అందించాలనే ఉద్దేశ్యంతో రంగవల్లి ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించామని ఎస్ఆర్‌కె డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం. రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఎస్ఆర్‌కె. డిగ్రీ కళాశాలలో రంగవల్లి ముగ్గుల పోటీలను ఆయన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలను అందిస్తూ విలువలతో కూడుకున్న సమాజాన్ని వారికి అందించాలనే ఉద్దేశ్యంతో కళాశాలలోని విద్యార్థినిలకు సంక్రాంతి పండుగ సందర్భంగా రంగవల్లి ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ పోటీలలో 93 మంది విద్యార్థినిలు పాల్గొన్నారని, ఈ పోటీల నిర్వహణ జడ్జిలుగా అధ్యాపకులు సరిత, విజయ, సంతోషిరాణి, శ్రీలత, దివ్యలు వ్యవహరించారన్నారు. విజేతలకు బహుమతులు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జి. శ్రీనివాస్, డైరెక్టర్‌లు సి.హెచ్. రాజశేఖర్, ఎం. రమేష్, డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అంతమే లక్ష్యంగా 'మనం' ముందుకు

క్యాలెండర్ ఆవిష్కరించిన రఘునందన్‌రావు

దుబ్బాక రూరల్, జనవరి 6, మనం న్యూస్ః అనతికాలంలోనే మనం తెలుగు దినపత్రిక ప్రజల్లోకి దూసుకెళ్ళిందని బిజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి రఘునందన్‌రావు అన్నారు. శనివారం రోజున స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌లో 2018 మనం కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు, ప్రభుత్వానికి మనం దినపత్రిక వారధిగా ఉంటుందన్నారు. ప్రజా సమస్యలను ఎత్తిచూపుతూ, అవినీతి అంతమే మనం పత్రిక లక్ష్యంగా ముందుకు వెళ్తుందన్నారు. అతి కొద్ది రోజుల్లోనే ప్రజా సమస్యల అజెండాగా ముందుకు పోతూ పత్రికా రంగంలో నూతన శకానికి నాంది పలికిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి కిసాన్‌మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట కమలాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి బాలేష్‌గౌడ్, దుబ్బాక అసెంబ్లీ కన్వీనర్ పల్లె వంశీకృష్ణగౌడ్, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎస్ఎన్‌చారి, నగర అధ్యక్షులు మంద అనిల్‌రెడ్డి, పడాల నరేందర్, బిజేవైయం నగర అధ్యక్షులుకిష్టంగారి రమేష్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్‌గౌడ్, మీడియా సెల్ ఇంచార్జ్



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రఘునందన్‌రావు

లక్ష్మణ్‌చారి బిజేపి, బిజేవైయం నాయకులు భాస్కర్‌రెడ్డి, గవ్వల రమేష్, ఎంగారి రాజిరెడ్డి, కొండల్‌రెడ్డి, మనం దినపత్రిక రిపోర్టర్ కిష్టమ్మగారి కృష్ణారెడ్డి, రూరల్ రిపోర్టర్ కిష్టమ్మగారి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా రంగనాయక్ సాగర్

సిద్దిపేట, జనవరి 06, మనం న్యూస్ ప్రతినిధిః- రిజర్వాయర్ల ఖిల్లాగా మారనున్న సిద్దిపేటలో జిల్లాలోని రంగనాయకర్ సాగర్ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ వెంకట్రాంరెడ్డి సూచించారు. సిద్దిపేటలో ఇప్పటికే పర్యాటక ప్రాంతంగా ఉన్న మినిట్యాంక్‌బండ్‌కు అనుబంధంగా నిర్మించనున్న శిల్పారామం కాన్సెప్ట్ ప్లాన్‌ను పక్షం రోజుల్లోగా సిద్దం చేయాలని జేసీ పద్మాకర్, అర్బన్‌ప్లానింగ్,కన్సల్టెంట్ లతో శనివారం నాడు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జలాశయాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దే క్రమంలో రంగనాయక సాగర్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కావాల్సిన ప్రణాళికలు సిద్దం చేయాలని, స్పోర్ట్స్ గ్యాలరీ, వాటర్ గేమ్స్, చిన్నారుల ఆట స్థలాలను ఏర్పాటు చేసేందుకు కావాల్సిన ప్రణాళికలు



సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

సిద్దం చేయాలని, త్వరలోనే పనులను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమీక్షసమావేశంలో డీఆర్ఓ చంద్రశేఖర్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసిల్దార్ పరమేశ్వర్‌లు పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగుల కాలమానిని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

మొదటి పేజీ తరువాయి...........

సంగారెడ్డి, జనవరి 6, మనం న్యూస్ బ్యూరోః తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో రూపొందించిన కాలమానిని శనివారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్‌కణ్ణన్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలు అందరికి చేరే విధముగా కృషి చేయాలనీ అన్నారు. రెవెన్యూ ఉద్యోగుల కృషి పని వలన ప్రభుత్వానికి మంచి గుర్తింపు వస్తున్నది అని వారికి కొనియాడారు. అనంతరం తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెన్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్ష/లు వై. శివప్రసాద్ మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగల కృషి ని గుర్తించి ప్రభుత్వ ప్రత్యేక అలవెన్సు కల్పించాలని కోరారు. జిల్లా విభజన సందర్భంగా జిల్లాలోని ఉద్యోగులను బదిలీలు చేయడం జరిగినది. వారిని వారి వారి జిల్లాలకు బదిలీ చేయాలని అన్నారు. జిల్లా విభజన వలన ఏర్పాడిన ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. ప్రస్తుతం ఉద్యోగులపైన ముగ్గురు నలుగురు చేసే పని ఒక్కరిపైన పడుతున్నదని కావున ప్రభుత్వం వెంటనే అర్హులైన ఉద్యోగులకి పదోన్నతులు కల్పించి అవసరమైన చోట ఖాళీల భర్తీకి తగు చర్య తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెవెనూయ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి బొమ్మ రాములు, కోశాధికారి గోపాల్, సహా అధ్యక్షులు షఫీ, కార్య నిర్వాహక కార్యదర్శి మిట్టపల్లి వర ప్రసాద్, ఉపాధ్యక్షులు పి. దశరథ్, నాయకులు గుండె రావు, బలరాజు, సయ్యద్ ఉమర్ పాషా, కిశోర్, కిష్టయ్య, విజయ్ కుమార్, తదితరలు పాల్గొన్నారు.

ప్రజా తెలంగాణ కోసమే పోరాటం

మొదటి పేజీ తరువాయి..........



ఏ ఒక్కరూ లేరన్నారు.కామారెడ్డి జిల్లాలో ఇసుక మాఫియా ఆగ డాలకు సాయిలు బలైతే వీఆర్ఏ కాదని కలెక్టర్, విడుతల వారీగా పనిచేస్తున్న క్రమంలో సాయి లు వీఆర్ఏనే అంటూ తహశీల్దార్ ప్రకటన చే యడం చూస్తుంటే రాష్ట్రంలో కలెక్టర్‌లు, ఎస్పీలు టీఆర్ఎస్‌కు తొత్తుల్లా వ్యవహరిస్తున్నట్లు స్ప ష్టంగా అర్ధమవుతుందన్నారు. రాష్ట్రంలో జరుగు తున్న విచ్చలవిడితనాన్ని రాష్ట్రపతి, గవర్నర్‌ను కలిసి విన్నవించినా పట్టించుకునే వారేలేర న్నారు. తెలంగాణ వస్తే దళితులే ముఖ్యమంత్రు లని పలికిన టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, ఎట్టి పరిస్థితు ల్లోనూ దళితులపై దాడులను ఉపేక్షించేది లేద న్నారు. తెలంగాణ తెచ్చుకున్నది కేసీఆర్ కుటుం బ పాలన కోసం కాదన్నారు. ఇసుక మాఫియా కు వ్యతిరేకంగా ప్రజా హక్కుల పరిరక్షణకు పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇసుక దందాలో కేసీఆర్ బంధువులదే ఆధిప త్యం అని, అందువలననే దళితులపై వరుసగా దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించ డం లేదన్నారు. నేరెళ్ళ సంఘటన జరిగి నెలలు దాటుతున్నా ఇప్పటికీ బాధితులు ఆసుపత్రుల్లోనే ఉన్నారన్నారు. దళితులపై దాడులు చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవడమే కాకుండా వారిని విధుల నుండి త ప్పించాలని డిమాండ్ చేశారు. మా యమాటలతో ఇన్నాళ్ళూ తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేస్తూ అ ధికారమే లక్ష్యంగా ముందుకు సా గిన ముఖ్యమంత్రి కేసీఆర్ బాటలో నే తనయుడు కేటీఆర్ పయనిస్తున్నాడన్నారు. నేరెళ్ళ బాధితుల కున్యాయం జరిగే వరకు పోరాటా లను కొనసాగిస్తూనే ఉంటామ న్నారు. సిద్దిపేట పాత బస్టాండ్, ఎల్లమ్మ దేవా లయం, ఇమాంబాద్, రామంచ, గుర్రాల గొంది జక్కాపూర్ మీదుగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు చేరుకుంది. ఈ పాదయాత్రలో టిపిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లమాస కృష్ణ, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి రంగారావు, ఆర్ఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి గోవింద్, ఎస్‌యుసిఐ రాష్ట్ర కార్యదర్శి మురహరి, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు గురజాల రవిందర్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్, జేఏసి రాష్ట్ర నాయకులు వెంకట్‌రెడ్డి, పెద్ది రాజు, సిద్దిపేట జిల్లా జేఏసి అధ్యక్షులు బాపురావు, ఎస్. ప్రవీణ్, ఆర్. లక్ష్మి, మల్లెపల్లి యాదిరెడ్డి, మల్లేష్, పశ్య పద్మ, డిజె నర్సింగారావు, చలపతి, పద్మ, అన్వేష్,బైరి రమేష్, ఎల్క దేవయ్య, కరికె శ్రీనివవాస్, రోమాల బాబు, సూకూరి ప్రవీణ్, తొడుపునూరి వెంకటేశం, డాల్ఫిన్ శ్రీను, పున్నం రెడ్డి, మంద పవన్, ఎడ్ల గురువారెడ్డి, మన్నె కుమార్, ఆముదాల మల్లారెడ్డి, రేవంత్‌కుమార్, గోపాల స్వామి, భాస్కర్, గ్యాదరి జగన్, సత్తయ్య తదితరులు ఉన్నారు.

సర్వే నంబర్ 345లో ఇండ్ల స్థలాలకు మద్దతుఇవ్వాలని వినతి

మంచిర్యాల, జనవరి 6,(మనం న్యూస్) : మంచిర్యాల జిల్లా కేంద్రంలో సర్వే నంబర్ 345లో గల ప్రభుత్వ భూమిలో ఇండ్లులేని నిరుపేదలు గుడిసెలు వెసుకోని ఉంటున్నారని, వీరికి అన్ని పార్టీల మద్దతూ కావాలని కోరుతూ శనివారం మాజీ ఎమ్మెల్సీ సతిమణి కొక్కిరాల సురేఖకు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు జాడి దేవరాజ్, ఫార్వడ్‌బ్లాక్ పార్టీ జిల్లా కార్యదర్శి బత్తుల మధులు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు ఆధ్వర్యంలో ఇండ్లులేని నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. అటు పిమ్మట ప్రభుత్వం మారినందున ఆ పట్టాలకు చట్టబద్ధత కరువైందన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు కల్పించడంలో తమకు మద్దతూ పలకాలన్నారు. గతంలో 7,500 పట్టాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం 345 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమిలో వేసిన గుడిసలకు ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు చొరవ తీసుకొని పేద ప్రజలకు అండగా నిలవాలని వినతి పత్రంలో కోరారు. దీనికి స్పందిన మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు, ఆయన సతిమణి మాట్లాడుతూ గతంలో ఇచ్చిన ఇండ్ల స్థలాల పట్టాలకు తమ వంతు మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. అవసరం అయితే కోర్టు నుండి చట్టబద్ధత కల్పించే విధంగా తమ వంతు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలను కల్పించడం జరుగుతుందన్నారు. ఇట్టి విషయంలో తూచాతప్పకుండా అమలు జరిగే విధంగా



మద్దతుపలకాలని విన్నవించుకుంటున్న నిరుపేదలు

చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇండ్లు వేసిన నిరుపేదలు ఆందోళన చెందాకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కమాలాకర్‌రావు, మాజీ కౌన్సిలర్లు బుద్దార్తి రాంచెందర్, దాసరి లచ్చన్న, గాండ్ల సత్తమ్మ, కాంగ్రెస్ పార్టీజిల్లా అధ్యక్షురాలు పడాల మాధవి, హేమలత, నాయకులు మోహన్‌రెడ్డి, పల్లవి, పట్టణ ఎస్సీసెల్ నాయకులు ఆవునూరి రవి, సతీష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

కృష్ణ మాదిగను విడుదల చేయాలని తహషీల్దార్‌కు వినతి

జిల్లా ఉపాధ్యక్షుడు అంబాల రాజేందర్

కాల్వశ్రీరాంపూర్,మనం న్యూస్ః ఎంఆర్‌పిఎస్ వ్యవసాయ స్థాపకుడు మందకృష్ణ మాదిగను వేంటనే చంచల్‌గూఢ జైలు నుండి వేంటనే బేషరత్‌గా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్ నాయకులు శనివారం తహశీల్దార్ రాంమోహన్‌కు వినతి పత్రం అందజేశారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గత 24సంవత్సరాల నుండి శాంతియుతంగా ఎంఆర్‌పిఎస్ వర్గీకరణ కోసం నిరంతర కృషి చేస్తున్న నాయకున్ని అరెస్ట్ చేయడం అప్రజస్వామీకమాన్నారు.వేంటనే అక్రమంగా పేట్టిన కేసులను ఎత్తివేచి వేంటనే జైలునుండి విడుదల చేయాలని,మందకృష్ణకు ఏహని జరిగిన అది ప్రభుత్వ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల రాజేందర్,విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు చల్లా రాయమల్లు,నాయకులు ఈర్లశ్రీనివాస్,మంథని రామస్వామి తదితరులు పాల్గోన్నారు.



సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి

సేద్య విభాగపు శాస్త్రవేత్త నరేష్

కాల్వశ్రీరాంపూర్,మనం న్యూస్ః సేంద్రియ ఎరువులు వాడడం వలన రైతులు అధిక దిగుబడి సాధించవచ్చని సేద్య విభాగపు శాస్త్రవేత్త నరేష్ సూచించారు.శనివారం మండలంలోని పేగడపల్లిలో రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో మాట్లాడారు.గ్రామంలో 25మంది రైతులను గుర్తించి వరుసగా 3సంవత్సరాలుగా సేంద్రియ ఎరువులు వాడాలని,దాని వలన లాభలను రైతులకు తెలిపారు.సికేవివై పరంపరాగతో కృషి వికాస్ యోజన ఆధ్వర్యంలో సుస్థిత వ్యవసాయం సేంద్రియ వ్యవసాయం,వరిలో సాగు విధానం,రైతులు రసాయన ఎరువులు పురుగు మందులు వాడడం భూములు తినడంపై అవగాహన కల్పించారు.కాంపోస్టు ఎరువుల వాడకం పేంచి,పంట మార్పిడి విధానాలను అవలంభిచినట్లయితే పంట దిగుమతి నాణ్యతగా వస్తుందని సూచించారు.రైతులకు సేంద్రియ పరికరాలను పంపీణీ చేశారు.ఈకార్యక్రమంలో ఏడిఏ జాకీర్ అలీ,ఎంపీపీ గొపాగాని సారయ్య గౌడ్,జెడ్పిటిసి లంక సదయ్య,సర్పంచ్ గొడుగు లక్ష్మిరాజ కొంరయ్య,ఎంపీటిసీ




చలిగంటి లలిత రాంచంద్రం ఉపసర్పంచ్,జంగ తిరుపతి రెడ్డి,ఎఓ కమాలాకర్,వ్యవసాయ విస్తనాధికారులు,రైతులు,గ్రామస్తులు పాల్గోన్నారు.

బ్యాంకు ఖాతాదారులు అపరిచిత కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

-సీఐ డి రఘుచందర్

బోయినపల్లి, జనవరి 6, మనంః బోయినపల్లి మండల కేంద్రంలో శనివారం రోజున బ్యాంకు ఖాతాదారులకు ఎస్ఐ రఘుచందర్ అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు ఎవరైన బ్యాంకు సిబ్బం ది మంటూ ఖాతావివరాలను అడిగితే అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ ఖాతాకు సంబంధించిన ఎలాంటి వివరాలను తెలపవద్దన్నారు. అపరిచిత కాల్స్ వస్తే సంబంధిత బ్యాంకులో గాని, పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయాలన్నారు. గత ంలో బోయినపల్లి మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన రాఘవ రెడ్డి ఖాతా నుండి రూ. 50 వేలు, జగ్గారావుపల్లి గ్రామానికి చెందిన గోపాల్‌రెడ్డి ఖాతా నుండి రూ. 50 వేలు, ర్యాగం శేఖర్ ఖాతా రూ.53 వేల 990 అప హరణకు గురైనట్లు పిర్యాదులు అందాయని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎస్ఐ ఎంవి సురేందర్‌రెడ్డి, ఏఎస్ఐ ఎస్ రవీందర్, హెచ్‌సి హెడ్‌కాని స్టెబుల్ ఆర్ కృష్ణ కుమార్, కానిస్టెబుల్లు, ఉన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య బృందం

కోనరావుపేట, జనవరి 6 (మనం న్యూస్) : మండలంలోని వట్టిమల్ల గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపాడు. ఇక్కడ ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ బాల స్వస్తియలో భాగంగా జిల్లా వైద్య బృందం విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి, మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డీ.సీ రావు, ప్రమోద, ఫార్మసిస్ట్ అర్చన, ఏఎన్ఎం అనురాధ, ఉపాధ్యాయులు మాధవి, సలాఉద్దీన్, ఈగ శ్రీనివాస్, గంగాధర్‌లు ఉన్నారు.

బోయినపల్లి ఆటోయూనియన్ అధ్యక్షుడిగా ఎడపల్లి రాజు

బోయినపల్లి, జనవరి 6, మనం న్యూస్ః బోయినపల్లి ఆటోయూనియన్ అధ్యక్షుడిగా ఎడపల్లి రాజును ఎన్నుకోవడం జరిగింది. ఉప అధ్యక్షులుగా పులి చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా పొత్తూరి రజనీకాంత్, కోశాధి కారిగా ఎడపల్లి శ్రీరాములు ఎన్ని కైయ్యారు. తన ఎన్నికకు సహక రించిన ఆటోయూనియన్ మిత్రు లకు రాజు కృతజ్ఞతలు తెలిపారు.



అధ్యక్షుడు ఎడపల్లి రాజు

జేఏసీ కో కన్వీనర్‌గా శ్రీకాంత్

కాల్వశ్రీరాంపూర్,మనం న్యూస్ః శ్రీరాంపూర్ మండలం టిజెఎసి కో కన్వీనర్‌గా జావుర్‌ఖాన్ పేట గ్రామానికి చెందిన మేకల శ్రీకాంత్‌ను నియమించినట్లు పెద్దపల్లి జిల్లా టి.జె.ఎ.సి చెర్మైన్ డొంకెన రవి తెలిపారు.ఈసందర్బంగా శ్రీకాంత్ మాట్లడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు



జెఎసి బలోపేతానికి కృషి చేస్తానన్నారు.తమ నియమకానికి సహకరించిన రాష్ట్ర జేఎసి చెర్మైన్ కోదండరాం,జిల్లా జేఎసి చెర్మైన్ డోంకేన రవిలకు కృతజ్ఞాతలు తెలిపారు.

ఆటోడ్రైవర్లకు ఉచిత ఇన్సూరెన్స్

గన్నేరువరం జనవరి06 మనం న్యూస్: తెలంగాణ ఆటోయూనియన్ తరపున ఆటో కార్మికులందరికి ఉచిత ఇన్సూరెన్స్ అందజేస్తామని రాష్ట్ర ఆటోయూనియన్ కార్యదర్శి బుర్ర కోటేశ్ గౌడ్ మండల కేంద్రంలో పత్రికా సమావేశంలో తెలియ జేశా రు.ఈ సంద ర్భంగా మాట్లా



డుతూ రెక్కాడితేగాని డొక్కా డని ఆటో కార్మికులు నిత్యం రోడ్డు ప్రమాదాల బారినపడుతున్నారని వారికి ఏమైనా జరిగితే వారి కుటుంబం వీధినపడుతుందని అందుకని ఆటోకార్మికులందరికి ఉచిత ఇన్సూరెన్స్ అందజేస్తున్నామని ఈ అవకాశాన్ని అందరు వినియోగించుకోగలరని అన్నారు.

ఇన్సూరెన్స్‌కు కావలసిన ధృవీకరణపత్రాలతో (బుర్ర కోటేశ్ గౌడ్-9505710091) సంప్రదించవలసిందిగా కోరారు.

నేడు టీఆర్ఎస్వి మండల కమిటీ ఎన్నిక

మిరుదొడ్డి, జనవరి 6, మనం న్యూస్ః నేడు మిరుదొడ్డి మండల కేంద్రంలో టీఆర్ఎస్వి మండల కమిటీ ఎన్నుకోవడం జరుగుతుందని టీఆర్ఎస్వి దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ పాపాని సురేష్‌గౌడ్, మిరుదొడ్డి మండల టీఆర్ఎస్వి యువజన మండల నాయకులు బలిజ రమేష్ తెలిపారు. శనివారం మిరుదొడ్డిలో విలేకరులతో వారు మాట్లాడుతూ ఈనెల 7 ఆదివారం ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో టీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు సోలిపేట సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో మిరుదొడ్డి మండల టీఆర్ఎస్వి కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల యువజన విభాగం నాయకులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

మార్కెట్ కమిటి ఛైర్మన్‌కు పలువురి శుభాకాంక్షలు



పుష్ప నగేష్ యాదవ్కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు

పటాన్ చెరున్యూస్ (06 మనం న్యూస్) : మార్కెటింగ్ కమిటి ఛైర్పర్సన్ పుష్పనగేష్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె నివాసానికి చేరుకున్న టిపియుఎస్ నాయకులు పుష్పగుచ్చాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిపియుఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనంపల్లి కమల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కెటింగ్ కమిటి ఛైర్పర్సన్గా పుష్ప నగేష్ యాదవ్ విలువైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిపియుఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ఎమ్మెల్యేను కలసిన పటాన్ చెరు సిఐ - 2

- నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ



ఎమ్మెల్యేను కలిసిన పటాన్చెరు సిఐ-2 రాజు

పటాన్ చెరు న్యూస్ (06 మ నం న్యూస్) : పటాన్చెరు పోలీస్ స్టేషన్కు రెండవ సీఐగా నూత నంగా బాధ్యతలు స్వీకరించిన రా జు, ఎమ్మెల్యేను కలసిశారు. ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో మహిపాల్ రెడ్డిని సిఐ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసంద ర్భంగా సిఐ2ని ఎమ్మెల్యే పుష్పగు చ్చాలతో అభినిందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

బస్సులను పునరుద్ధరించిన ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

నారాయణఖేడ్, జనవరి6, మనం న్యూస్ః

హైదరాబాద్, ఒంగోల్, విజయవాడ ప్రాంతాలకు వెళ్లే ఖేడ్ ఆర్టీసీ బస్సులు నూతన బస్టాండ్ నుంచి కాకుండా రాజీవ్‌చౌరస్తా వరకు కొనసాగేలా ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించిన ఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి చిత్రపటానికి శనివారం టీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రయాణికులు, ప్రజలు, వ్యాపారస్తుల సౌకర్యార్థం ఎమ్మెల్యే ఆర్టీసీ అధికారులతో సంప్రదింపులు జరిపి గతంలో లాగానే తిరిగి రాజీవ్‌చౌరస్తా నుంచి బస్సులు వెళ్లేలా కృషి చేసినందుకు పాలాభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, నజీబ్, ముజమిల్, బాసిత్, రామకృష్ణ, సంగప్పపాటిల్, జమీల్, సత్యపాల్‌రెడ్డి, మున్వర్, చన్‌బసప్ప, మానిక్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థులకు క్రీడాపరికరాలు అందించిన విక్రమ్ రెడ్డి

జిన్నారం న్యూస్ (06 మనం న్యూస్) : జిన్నారం మండలంలోని ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు టిఆర్ఎస్వి నాయకుడు గూడెం విక్రమ్ రెడ్డి క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. క్రీడా సామాగ్రితోపాటూ మినరల్ వాటర్ బాటిల్స్, వైట్ పేపర్లను కూడా అందించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్వి నాయకుడు గూడెం విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గతంలో తాను ఈ కళాశాలలో సభ్యత్వ నమోదు కోసం వచ్చినప్పుడు ఇక్కడి విద్యార్థులు తమకు క్రీడా పరికరాలు కావలని కోరారని, ఈ నేపథ్యంలో విద్యార్థులకు క్రీడా వస్తువులు అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొనే అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేందుకు టిఆర్ఎస్వి ముందుంటుందని, విద్యార్థులకు అండగా నిలుస్తామని తెలిపారు. విద్యార్థులు చదువులతోపాటూ క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలలను తెలంగాణ ప్రభుత్వం ప్రైవేటుకు ధీటుగా తీర్చిదిద్దుతుందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు మైనార్టీ విద్యార్థుల కోసం ప్రభుత్వం గురుకులాలను ప్రారంభించి, నాణ్యమైన విద్యను అందజేస్తుందని తెలిపారు. విద్యార్థుల అవసరాలను, సమస్యలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని గూడెం విక్రమ్ రెడ్డి విద్యార్థులకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ వి



విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందిస్తున్న విక్రమ్ రెడ్డి

కోర్డినేటర్ కృష్ణకాంత్ యాదవ్, టీఆర్ఎస్వీ జిన్నారం మండల అధ్యక్షుడు మహేష్, టీఆర్ఎస్వీ రామచంద్రాపురం మండల అధ్యక్షుడు చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు

మన సంస్కృతిని కాపాడుకుందాం

- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ
- ఘనంగా సంక్రాంతి సంబురాలు
- మహిళలకు ముగ్గుల పోటీలు
- అందమైన రంగవల్లులు వేసిన మహిళలు
- విజేతలకు బహుమతులు

రామచంద్రాపురం న్యూస్ (06 మనం న్యూస్) : రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ మల్లెపల్లి సోమిరెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. మహిళలు తీర్చిదిద్దిన ముగ్గులను పరిశీలించిన వారు విజేతలకు బహుమతులు అందించారు. ముగ్గుల పోటీలో మొదటి స్థానంలో నిలిచిన విజేతకు 2.50 గ్రాముల బంగారు ఉంగరాన్ని, ద్వితీయ బహుమతిగా గ్రైండర్, మూడవ బహుమతిగా ప్రెసర్ కుక్కర్ ను అందజేసారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్



బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే

రెడ్డి మాట్లాడుతూ ముగ్గులు మన సంస్క ృతి సాంప్రదాయాలకు నిదర్శనమని, సంక్రాంతి పండుగ వస్తుందంటే ప్రతి ఇళ్లు కళకళలాడుతుందని తెలిపారు. మన సంస్క ృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాదగిరి యాదవ్, జడ్పిటిసి రాములు గౌడ్, కార్పోరేటర్లు సింధూ ఆదర్శ్ రెడ్డి, తొంట అంజయ్య, మార్కెటింగ్ కమిటి ఛైర్పర్సన్ పుష్పనగేష్, మల్లెపల్లి బుచ్చిరెడ్డి పాల్గొన్నారు

ఫుట్బాల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

రెండు రోజులపాటూ టోర్నమెంట్

గ్రీన్ సిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు

పాల్గొన్న 26 జట్లు

ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే

రామచంద్రాపురం న్యూస్ (06 మనం న్యూస్) : రామచంద్రాపురం మండలం బెల్ టౌన్ షిప్లోని హాకి మైదానంలో రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. రెండు రోజులపాటూ జరిగే ఈ టోర్నమెంట్ను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ టోర్నమెంట్లో 26 జట్లు పాల్గొంటున్నాయి. ఆదివారం ఈ టోర్నమెంట్ ముగియనుండగా, ఈ టోర్నమెంట్ నిర్వహణకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు తాను ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాదగిరి యాదవ్, జడ్పిటిసి రాములు గౌడ్,



టోర్నమెంట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కార్పోరేటర్ తొంట అంజయ్య తదితరులు పాల్గొన్నారు

ఆధార్‌కార్డు ఉంటేనే ఎరువుల విక్రయాలు



దౌల్తాబాద్, జనవరి 6, మనం న్యూస్ః ప్రతి రైతు డిబిటి మిషన్‌లో ఆధార్ నెంబర్, వేలిముద్ర వేసి ఎరువులు పొందాలని మండల వ్యవసాయ అధికారి గోవిందరాజులు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆధార్‌కార్డు ఉంటేనే ఎరువులు విక్రయిస్తామని, ఈనెల 1వ తేది నుండే ఆ నిబంధన అమలులో ఉందని, మండలంలోని 13 దుకాణాల్లో డిబిటి మిషన్‌లు అందుబాటులో ఉంచామన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యల వల్ల కృత్రిమ కొరత, ధరల పెంపునకు చెక్ పడనుందని, అన్నదాతల కష్టాలకు కాలం చెల్లిందన్నారు. మండలంలో యూరియా 410 టన్నులు, దుక్కి మందు 220 టన్నులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉంచామని, వాటిని మోతాదుకు మించి వాడకుండా అవసరమైన మేరకు వాడాలని, సేంద్రియ ఎరువులను క్రమక్రమంగా పెంపొందించుకోవాలని సూచించారు.

2 ఏళ్లుగా నరకయాతన పడుతున్న మాతృమూర్తి

మంచిర్యాల ప్రతినిధి, జనవరి 6, (మనం న్యూస్) : మంచిర్యాల జిల్లా కేంద్రంలో 12వ వార్డుకు చెందిన కొయాకర్ రితిష్ 7 సంవత్సరాల బాలుడు. గత 2 సంవత్సరాల క్రితం ఒక స్కూల్‌బస్సు బాలుడి నడుం మీద నుండి వెళ్లిందని, దీంతో బాలుడి నడుం పూర్తిగా విరిగిపోయింది. బాలుడి తల్లిదండ్రులు నిరుపేదలైనందున శస్త్రచికిత్సలకు డబ్బులు లేక రెండు సంవత్సరాలుగా నరకయాతన పడుచున్నారు. కనీసం ప్రమాదానికి కారణం అయినటువంటి బస్సుపై, పాఠశాల యాజమాన్యంపై కేసు నమోదు చేయకపోవడం చూస్తే వారి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. బాలుడి తల్లి మౌనిక, తండ్రి కొయాకర్ శేఖర్ కూలి పనిచేసి జీవనం సాగించే వారు. కూలీ పనిచేయకుంటే రోజు గడిచే పరిస్థితి లేదు. వారికి ఒక్కగాను ఒక్కకుమారుడు రితిష్‌కు ఇలా జరగడంతో వారు అతని పరిస్థితిని చూసి కన్నీరు మున్నీరు అవుతున్నారు. కనీసం సీఎం రిలీఫ్‌ఫండ్ సైతం ఇంత వరకు మంజూరు కాలేదు. తెల్లరేషన్‌కార్డు కలిగి ఉండిన ఇంత వరకు నాయకుల కరుణ కలుగలేదు. బా లుడి నడుం పోవడ ంతో మూత్రనాళం దెబ్బ తిన్నది. నిరంతరం జీవి తకాలం యూరిన్ బ్యా గ్‌తో నరకయాతన పడా ల్సివస్తుంది. ఇట్టి విష యంలో జిల్లా అధికా రులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని బాలుడి తల్లిదండ్రులు మోర పెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా దాతలు ముందు కువచ్చి బాలుడి శస్త్రచికిత్స నిమిత్తం సహాయ, సహకారాలు అందించాల్సిందిగా కోరారు. సంప్రదించాల్సిన సెల్ నంబర్ : 9652467450లో సంప్రదించాలని కోరారు.

సామాజిక సేవలో పోలీసుల పాత్ర కీలకం

మంచిర్యాల ప్రతినిధి, జనవరి 6, (మనం న్యూస్) : జిల్లా కేంద్రంలో జన్మభూమినగర్‌లో శనివారం మంచిర్యాల ఎసిపి గౌస్‌బాబా వార్డు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉదయం 6 గంటల నుండి కాలనీలో పర్యటించించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కాలనీలో ట్రాఫిక్ సమస్య బాగా ఉందని, కొంత మంది భూకబ్జాదారులు కబ్జాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు స్పందించిన ఎసిపి గౌస్‌బాబా ట్రాఫిక్ సమస్యపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. అదే విధంగా కాలనీలో వస్తున్నా తగాదాలపై వెంటనే స్పందించనున్నట్లు తెలిపారు.

ఉత్తమ ఫలితాల సాధనలో తల్లిదండ్రుల సహకారం కావాలి

- ఎంఇఓ దేశిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఇఓ



సమావేశానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు

నంగునూరు, జనవరి 6, మనం న్యూస్ః మండల కేంద్రమైన నంగునూరులోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజుల నాగభూషణం అధ్యక్షతన జరిగిన 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఫలితాల సాధనలో తల్లిదండ్రుల సహకారం కీలకమైనదని అన్నారు. 65 రోజులు విద్యార్థులు బాగా చదివడానికి ఇంటివద్ద తగిన వాతావరణం ఏర్పాటు చేయాలన్నారు. 10వ తరగతి పరీక్షలకు ఈ సమయం కీలకమైనదని, విద్యార్థుల ఇంటి వద్ద టివిలుగానీ, సెల్ ఫోన్ వంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉంచాలన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండడానికి తల్లిదండ్రులు విద్యార్థులను నియంత్రణ చేపట్టాలన్నారు. భావిజీతానికి పదవ తరగతి పరీక్షలు కీలకమైనవన్నారు. విద్యార్థులు విజయం సాధించడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులకు చక్కని సమన్వయం కలిగి ఉండాలన్నారు. 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు విద్యార్థులను వ్యక్తిగతం దత్తత తీసుకోవడంతో మరింత కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు చేస్తున్న కృషికి తల్లిదండ్రులు పూర్తిగా సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎంసి ఛైర్మన్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు ముకుందం, బిక్షపతి, నాగరాజు, శ్రీనివాస్, సి.హెచ్. శ్రీనివాస్, నర్సింహారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, సుకన్య, హైమావతి, యాదగిరి, రమేష్, వెంకటకృష్ణయ్యలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

తెరాస కార్యకర్తల్లా మాట్లాడుతున్న ప్రభుత్వ అధికారులు

నంగునూరు, జనవరి 6, మనం న్యూస్ః తెరాస కార్యకర్తల్లాగా ప్రభుత్వ అధికారులు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దేవులపల్లి యాదగిరి అన్నారు. శనివారంనాడు మండల కేంద్రమైన నంగునూరులో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెరాస రాక్షస పాలన సాగిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవినీతి అక్రమాలకు అధికారులు అండదండలు అందిస్తూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు చేస్తూ అధికారులు దాడులకు ఎగబడ్డారన్నారు. దొంగ లుదొంగలు కలిసి ఊర్లు పంచుకున్న చందంగా తెరాస నాయకులు, కార్యకర్తలు ఎవరి స్థాయిలో వారు అందినకాడికి దోచుకుంటున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు అన్నీ తెలిసి ఉన్నా కూడా చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడం కోసం కేటీఆర్, హరీష్‌రావులు ఎలుకకు పిల్లి సక్కెంగా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటిపల్లి శ్రీనివాస్, మద్దెబోయిన నరేందర్, చెలికాని యాదగిరి, గౌరెబోయిన సంపత్‌కుమార్, చెలికాని కృష్ణ, కోల యాదగిరిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న దేవులపల్లి యాదగిరి

శ్రీనివాస్‌కు ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ నియామకం పట్ల హర్షం

సిద్దిపేట రూరల్, జనవరి 6, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర పార్టీ స్థాపన నుండి విద్యార్థి దశలోనే విద్యార్థిసంఘాలను ఏకతాటిపైకి తెచ్చిన విద్యార్థి నేత ఎర్రోల్ల శ్రీనివాస్‌కు ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ పదవి దక్కడం సంతోషకరమని ఎంపిపి ఎర్ర యాదయ్య అన్నారు. శనివారం హైదరాబాద్‌లో శ్రీనివాస్‌ను కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ పదవి సిద్దిపేట బిడ్డకు ఇచ్చి సిద్దిపేట గడ్డ దళితుల గౌరవం పెంచిన సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు దక్కిందన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తడ్కపల్లి సర్పంచ్ బాల్‌నర్సయ్య, పార్టీసీనియర్ నాయకులు



గ్యార యాదగిరి, పెద్ది బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 7)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

తలపెట్టిన పనులు నెరవేరుతాయి.ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి.ఆర్థికంగా పురోగతి సాధించే అవకాశాలున్నాయి. ఉద్యోగ పరిస్థితులు కూడా సానుకూలంగా ఉంటాయి.సహోద్యోగుల ఒత్తిడి పెరుగుతుంది.కోర్టు వివాదాలు మీకు అనుకూలంగా పరిష్కారమవుతాయి.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఆదాయానికి లోటు ఉండదు.కానీ ఖర్చులు పెరిగి, ఒక్కోసారి అప్పులు చేయాల్సి వస్తుంది.పెళ్లి ఏర్పాట్లలో నిమగ్నం అవుతారు.ప్రేమ వ్యవహారాల్లో ఆశించిన సహకారం లభించకపోవచ్చు.ఆరోగ్యం చికాకు కలిగిస్తుంది.ఉద్యోగ పరిస్థితులు నిరాశ కలిగిస్తాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఉద్యోగంలో పైఅధికారుల మెప్పు పొందుతారు.ఇష్టపడిన ప్రాంతానికి బదిలీ అయ్యే సూచనలున్నాయి.అదనపు బాధ్యతలు ఉంటాయి.ఆదాయం బాగానే ఉంటుంది.ప్రేమ, పెళ్లివ్యవహారాలకు అనుకూల సమయం.కోర్టు కేసులు అనుకూలంగా పరిష్కారం అవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఇష్టం లేని ప్రాంతాలకు బదలీ అయ్యే సూచనలున్నాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఖర్చులు అదుపు తప్పుతాయి. ఆరోగ్యం కుదుటపడుతుంది. బంధుమిత్రులు అవసరానికి ఆదుకోరు. ఓ కుటుంబ సభ్యుడి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

అడపా దడపా ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. బంధుమిత్రులతో వాగ్వాదాలకు దిగకండి. ఆవేశకావేషాలకు ఇది సమయం కాదు. ఖర్చులకు కళ్లెం వేయాలి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ప్రేమ వ్యవహారాలు విజయవంతం కాకపోవచ్చు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఇంట్లో మనశ్శాంతి నెలకొంటుంది. ఆదాయం నిలకడగా ఉంటుంది. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. అర్ధాష్టమ శని కారణంగా తరచూ ఆరోగ్య సమస్యలు ఎదురవుతుంటాయి. కోర్టు కేసులు సంతృప్తికరంగా పరిష్కారం అవుతాయి. పని భారం బాగా పెరుగుతుంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

ఉద్యోగంలో తోటి ఉద్యోగులు తమ అవసరాలకు మిమ్మల్ని ఉపయోగించుకుంటారు. రియల్టీ రంగంలోని వారికి కలిసి వచ్చే కాలం. ప్రయాణాలు ఎక్కువవుతాయి. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు చాలావరకు ఫలిస్తాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఇంట్లో ఈగల మోత బయట పల్లకీల మోత అన్నట్టుగా ఉంటుంది.గృహ సమస్యలు చికాకు పెడతాయి.ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయి.శుభ కార్యాలకు సంప్రదింపులు జరుపుతారు.ప్రేమల్లో తొందరపడకండి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఉద్యోగం మారడానికి గట్టి ప్రయత్నాలు చేస్తారు. ప్రస్తుతం ఉన్న ఉద్యోగంలో చికాకులు పెరుగుతాయి. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. ప్రేమలకు దూరంగా ఉండండి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఇల్లు మారాలని నిర్ణయించుకుంటారు. స్థాన చలనానికి కూడా అవకాశం ఉంది. ఆదాయం బాగున్నా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాలు మిమ్మల్ని ఇబ్బంది పెడతాయి.పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ప్రయాణాలు చేయాల్సి రావచ్చు.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

అన్ని విధాలా అనుకూలమైన సమయం. వృత్తి ఉద్యోగాలలో అనుకూలత ఉంటుంది. సమాజంలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆదాయం పెరుగుతుంది. బంధు మిత్రులకు సహాయం చేస్తారు. పిల్లలకు సంబంధించి శుభ వార్తలు వింటారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పెళ్లి ప్రయత్నాలు సఫలం అవుతాయి. ఆదాయానికి లోటు ఉండదు. అప్పులు తీర్చే ప్రయత్నం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. జీవిత భాగస్వామి ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి.

ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయండి

-నేడే గజ్వేల్‌లో ధర్మదీక్ష



ఆయుత ధర్మదీక్ష వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న ఉద్యోగులు

దుబ్బాక రూరల్, జనవరి 6, మనం న్యూస్: నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని కోరుతూ నేడు గజ్వేల్‌లో జరిగే ఆయుత ధర్మదీక్షకు ఉద్యోగులంతా తరలిరావాలని టిఎస్‌సిపిఎస్ఇయు జిల్లా అధ్యక్షులు బాబు అన్నారు. శనివారం రోజున దుబ్బాకలోని ఎస్టీఓ, ఎంఇఓ, ఎంఆర్ఓ, ఎంపిడిఓ, ఆదర్శ మోడల్ స్కూల్ లచ్చపేట, జెడ్పిహెచ్ఎస్ రామ క్కపేట కార్యాలయాల వద్ద ధర్మదీక్ష గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులపైన ఆర్థిక దోపిడీకి గురిచేస్తూ సామా జిక భద్రత లేకుండా చేస్తూ జీవితాలను చీకటిమయం చేస్తున్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ వెంకటయ్య, ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు

హాజరైన ఉప సభాపతి పద్మా దేవేందర్ రెడ్డి


మున్సిపల్ కార్యాలయంలో కేకును కట్ చేస్తున్న ఉప సభాపతి

మెదక్ , జనవరి 6 , మనం న్యూస్ , తెలంగాణ రాష్ట్ర ఉప సభాపతి పద్మా దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకుని మెదక్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్ ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ఉప సభాపతి పద్మా దేవేందర్ రెడ్డి హాజరై కేకును కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ముఖ్యమంత్రి తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చేందుకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నారని అన్నారు.ఈ పథకాలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తన జన్మదిన వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పివిడి ప్రసాద్ రావు , వైస్ చైర్మన్ రాగి అశోక్ , కౌన్సిలర్లు అనిల్ కుమార్ , మాయ మల్లేశం ,ఆర్కె శ్రీను , ఐతారం నర్సింలు , సలాం , వెంకట్ రమణ , మదుసుదన్ రావు , రబిన్ దివాకర్ , సోహేల్ , జెల్ల గాయత్రి , మెంగని విజయలక్ష్మి , గడ్డమీది యశోద , సులోచన , అనూష , అంకం చంద్రకళ , బట్టి సులోచన , ఆరేళ్ళ గాయత్రితో పాటు ఎఈ చిరంజీవి , బట్టి రమేష్‌తో పాటు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

డబుల్‌బెడ్‌రూమ్‌లు నాణ్యతతో నిర్మించాలి


డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులను పరిశీలిస్తున్న దశ్యం

హవేళిఘణపూర్ , జనవరి 6 , మనం న్యూస్ , మండల కేంద్రమైన హవేళిఘణపూర్‌లో గంగిరెద్దుల కాలనీలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల నాణ్యతతో పనులు కొనసాగుతున్నాయని, వెంటనే నాణ్యతతో నిర్మించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం, అశోక్, గోపాల్, నారాయణలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం డబుల్ బెడ్‌రూమ్ నిర్మాణంలో ఇసుక, సిమెంటు, స్టీల్ తక్కువగా వాడుతున్నారని ఆరోపించారు. వెంటనే అధికారులు స్పందించి నాణ్యతతో పనులు కొనసాగేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలి



దుబ్బాక, జనవరి 6, మనం న్యూస్: గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని ఖచ్చితంగా అందించాలని దుబ్బాక జెడ్పిటిసి వేల్పుల గౌతమి మహేష్ అన్నారు. శనివారం రోజున దుబ్బాకలోని 7వ అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడిలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని, గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తే సాధారణ ప్రసవం జరుగుతుందన్నారు. అంగన్‌వాడికి వచ్చే చిన్నారులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలని వారు సూచించారు. అంతకుముందు ఈ కార్యక్రమంలో మహేష్, భరత్, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

హవేలిఘనపూర్‌లో ఘనంగా పద్మా దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు


హవేలిఘణపూర్‌లో కేక్‌కట్ చేస్తున్న దశ్యం


భారీ స్వాగతం పలుకుతున్న మండల నాయకులు

హవేళిఘణపూర్ , జనవరి 6 , మనం న్యూస్ : మండల కేంద్రమైన హవేళిఘణపూర్‌లో శనివారం రోజు డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో భారీ కేక్‌ను ఏర్పాటు చేసి కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కో- ఆర్డినేటర్ మంద శ్రీహరి, మండలంలోని సర్పంచ్‌లు మేకల సునీత సాయిలు, పద్మరాజు, పోచయ్య, సాయిలు, రేఖనాగేశ్వర్‌రావు, ఎంపీటీసీలు లింగం సాయిలు, నాయకులు రాంచంద్రారెడ్డి, సత్యంగౌడ్, సంతోష్, ఉప సర్పంచ్ సిద్దయ్య, గణపతి, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే

రామచంద్రాపురం న్యూస్ (06 మనం న్యూస్) : రామచంద్రాపురం మండలం తెల్లపూర్ గ్రామానికి చెందిన జి భాగ్యమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. పేదరికంతో ఉన్న ఆమె తన చికిత్స కోసం సీఎం సహాయ నిధిని ఆశ్రయించింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి భాగ్యమ్మకు మెరుగైన చికిత్స అందించేందుకు సీఎం సహాయ నిధి నుంచి 60వేల రూపాయలను మంజూరు చేయించారు. ఈ చెక్కును ఎమ్మెల్యే భాగ్యమ్మకుతన క్యాంపు కార్యాలయంలో అందించిన ఎమ్మెల్యే, పేదలకు అండగా సిఎం సహాయ నిధి నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ యాదవ్, వెంకటేష్ గౌడ్, శ్రీధర్ చారి తదితరులు పాల్గొన్నారు

బచ్చుగూడెం దర్గాను అభివృద్ధి చేస్తాం – ఎమ్మెల్యే



దర్గాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

పటాన్ చెరు న్యూస్ (06 మనం న్యూస్) : పటాన్ చెరు మండలం బచ్చుగూడెం చౌరస్తాలో ఉన్న దర్గాను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఎమ్పిటిసితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా దర్గా చుట్టూ ప్రహరీగోడ నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బచ్చుగూడెం దర్గాకు ఎంతో ప్రాధన్యత ఉందని, ఈ దర్గాను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. త్వరలోనే దర్గా చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మిస్తామని తెలిపారు.

ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయండి




గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

నంగునూరు, జనవరి 6, మనం న్యూస్ః నేడు గజ్వేల్‌లో జరిగే ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని నంగునూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం అన్నారు. శనివారంనాడు మండల కేంద్రమైన నంగునూరులోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు ఆయుత ధర్మదీక్ష గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలంటూ ఈనెల 7న గజ్వేల్‌లోని ఓపెన్ గ్రౌండ్ సంతోషి మాత దేవాలయం పక్కన చేపట్టిన ఆయుత ధర్మ దీక్షకు ఉపాధ్యాయులందరూ హాజరు కావాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు ఆయుత ధర్మదీక్ష గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముకుందం, నాగరాజు, శ్రీనివాస్, చంద్రశేఖర్‌శర్మ, రమేష్, జనార్ధన్, శ్రీనివాస్‌రెడ్డి, హైమావతి, సుకన్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనాపూర్ గ్రామ సమస్యలు పరిష్కరిస్తా

– ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



గ్రామ పెద్దలతో సమావేశమైన ఎమ్మెల్యే

రామచంద్రాపురం న్యూస్ (06 మనం న్యూస్) : పటాన్ చెరు మండలంలోని ఘనపూర్ గ్రామంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ పెద్దలతో సమావేశమై, గ్రామంలోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న పోచమ్మ ఆలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తాను ఎంపిపిగా ఉన్న సమయంలో ఘనపూర్లో పోచమ్మ ఆలయ నిర్మాణం చేపట్టామని, అయితే కొన్ని కారణాలతో ఆలయ నిర్మాణం సగంలోనే నిలిచిపోయిందని తెలిపారు. త్వరలోనే ఈ ఆలయాన్ని అన్నీ హంగులతో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న సమస్యలు ఓ క్రమ పద్దతిన పరిష్కరిస్తామన్నారు. వ్యవసాయానికి 24గంటల విద్యుత్ అందించేందుకు గ్రామంలో ఓ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరారని, త్వరలోనే ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడి దుర్గ ప్రసాద్, ఎంపిపి శ్రీశైలంయాదవ్, సర్పంచ్ విటల్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, ఉపసర్పంచ్ దుర్గయ్య, జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ కుమార్ గౌడ్, టీఆర్ఎస్ నాయకుడు కాశీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యసహకార సంఘం సభ్యత్వ నమోదు



సభ్యత్వం స్వీకరిస్తున్న మత్స్యకారులు

జిన్నారం న్యూస్ (06 మనం న్యూస్)08 : జిన్నారం పరిధిలోని నల్లవల్లి, కొత్తపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో మత్స్యకార సంఘం నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఆత్మకమిటి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆత్మకమిటి ఛైర్మన్ గడీల కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన పలువురు మత్స్యకారుల నుంచి సభ్యత్వం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మత్స్యకార సంఘంలో సభ్యత్వం స్వీకరించడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని అన్నారు. సంఘంలో ఉన్న వారికి ప్రభుత్వ పథకాలు ఎప్పటికప్పుడు తెలియజేయడంతోపాటూ, వాటిని సద్వినియోగం చేసుకోవడం, చేప పిల్లలను ఉచితంగా అందించడం, టాటా ఏసి వాహనాలు, తెప్పలు, వలలు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే వారికి 6లక్షల రూపాయలు ప్రమాద బీమా అందిస్తామరని తెలిపారు. మత్స్యాకారులను ఆదుకునేందుకు, వారి సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, ఆత్మకమిటిని మరింత పటిష్టపరిచేందుకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రబాకర్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు

విధ్యార్థులపై ఒత్తిడి చేస్తున్న శ్రీ చైతన్య , నారాయణ విద్య సంస్థల గుర్తింపులను రద్దు చేయాలి

– ఎబివిపి మండల కన్వీనర్ తుల్జారం



వాలు పోస్టరును ఆవిష్కరిస్తున్న దృశ్యం

రేగోడ్ , జనవరి 6 , మనం న్యూస్ , విధ్యార్థులపై చదువు ఒత్తిడి పెంచి విధ్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న శ్రీ చైతన్య , నారాయణ గుర్తింపులను రద్దు చేయాలని మండల ఎబివిపి కన్వీనర్ తుల్జారం అన్నారు.శనివారం రేగోడ్ మండలంలోని ఉపాద్యాయులపై జరుగుతున్న అరాచకాల వాలుపోస్టరును ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ చైతన్య , నారాయణ విద్య సంస్థలలో పని చేస్తున్న ఉపాద్యాయురాలు శ్రీలతను జయసింహారెడ్డి వేదించడం కారణంగానే ఆమే మృతి చెందిందని వారు అన్నారు.విద్యా సంస్థలలో జరుగుతున్న అక్రమాలపై హైకోర్టు జడ్జి చేత విచారణ జరిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల కోకన్వీనర్ సల్మాన్ , తుకారం , నరేందర్ , ప్రవీణ్ తదితరులు పాల్గోన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



నంగునూరు, జనవరి 6, మనం న్యూస్ః రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని జెడ్పి వైస్ ఛైర్మన్ రాగుల సారయ్య అన్నారు. శనివారంనాడు మండల కేంద్రమైన నంగునూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని, రైతులు పండించిన పంటకు మద్ధతు ధర కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ సబ్ కమిటీని ఏర్పాటు చే సినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి కింద ఎకరానికి రూ. 4 వేల చొప్పున సంవత్సరానికి రూ. 8 వేలు అందించడం జరుగుతుందన్నారు. దీంతోపాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ పనిముట్లను, ఎరువులను, విత్తనాలను అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. అలాగే వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇవ్వడంతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టు, రంగనాయక, మల్లన్న, కొండపోచమ్మ ప్రాజెక్టు కాలువల ద్వారా సాగునీరు అందించేందుకు మంత్రి హరీష్‌రావు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. 24 గంటల కరెంటును వ్యవసాయానికి ఇచ్చి దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. బంగారు తెలంగాణ కేసీఆర్, హరీష్‌రావులతోనే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులకు పెద్దపీట వేస్తూ అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో రైతు మండల సమన్వయ కమిటీ అధ్యక్షులు కిష్టారెడ్డి, నాయకులు నర్సిలు, భాస్కర్‌రెడ్డిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఉపసభాపతికి శుభాకాంక్షలు తెలిపిన ఛైర్మన్‌లు



డిప్యూటీ స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

గజ్వేల్, జనవరి 6, మనం న్యూస్‌: శాసనసభ ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డికి రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ తూంకుంట నర్సారెడ్డి, ఫుడ్ కార్పోరేషన్ ఛైర్మన్ ఎలక్షన్‌రెడ్డిలు ఆమె నివాస గృహంలో ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ముఖ్యమంత్రి కేసీఆర్‌తో అహర్నిషలు కృషి చేస్తూ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్రానికి మొదటి మహిళా ఉప సభాపతిగా ఎన్నిక కావడం, భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహిపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డబుల్‌బెడ్‌రూం మంజూరిలో దళితులకు అన్యాయం



బిజేపి రాష్ట్ర అధ్యక్షునికి వినతిపత్రం అందిస్తున్న దళిత మహిళ

గజ్వేల్, జనవరి 6, మనం న్యూస్‌: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత గ్రామంలో ఓ దళిత కుటుంబానికి అన్యాయం జరిగిందని జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేస్తే నిర్లక్ష్యంవహిస్తున్నారని దళిత కుటుంబ సభ్యులు బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బంగారు లక్ష్మణ్‌కు వినతిపత్రం అందించారు. ఎర్రవల్లి గ్రామంలో దళితకుటుంబానికి 250 గజాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని డబుల్‌బెడ్‌రూంల ఇళ్ల మంజూరిలో అన్యాయం జరిగితే గ్రామ పెద్దలకు, జిల్లా కలెక్టర్‌కు తమ బాధను వెల్లబుచ్చుకుంటుంటే దళితులని, ఏం చేసుకుంటారో చేసుకోండని బెదిరింపులకు గురిచేస్తున్నారని, అధికారి పార్టీకి చెందిన నేతలు పట్టించుకోకపోవడంతో బిజేపి రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్‌కు వినతిపత్రం ఇస్తూ న్యాయం చేయాలని విలేకరులతో తమ బాధను వెల్లగక్కారు. ఈ విషయమై లక్ష్మణ్ మాట్లాడుతూ సమస్యను ఎస్సీ కమీషన్ దృష్టికి తీసుకెళ్ళి న్యాయం జరిగేట్లు చూస్తానని హామీ ఇచ్చారు.

పీఆర్‌టీయు డైరీ ఆవిష్కరణ



సిద్దిపేట, జనవరి 6, మనం న్యూస్ ప్రతినిధిః ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి పిఆర్‌టియు కృషి చేస్తుందని జిల్లా పిఆర్‌టియు అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి అన్నారు. శనివారం పిఆర్‌టియు సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట డిఈఓ కార్యాలయంలో డిప్యూటీ డిఈఓ శ్యాంప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాన కార్యదర్శి కొత్త నరేందర్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దు, సర్వీస్ రూల్స్ అమలు చేయడం, ప్రమోషన్‌లు, బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని పిఆర్‌టియు తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎంఇఓ నర్సమ్మ, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

ప్రారంభమైన చాముండేశ్వరి దేవి 35వ వార్షికోత్సవాలు

- పోటేత్తిన భక్తజనం
- మూడు రోజులు జరుగనున్న జాతర
- కుండలతో నీళ్లు తెచ్చి జలాభిషేకం చేసిన భక్తులు

చిలిప్‌చెడ్ , జనవరి 6 , మనం న్యూస్ : చిలిప్‌చెడ్ మండల పరిధిలోని చిట్కూల్ మంజీరా నది ఒడ్డున వెలసిన చాముండేశ్వరి దేవి 35 వ వార్షికోత్సవం శనివారం అంగరంగ వైభవంగా చాముండేశ్వరి శాక్త మండలి ఆధ్వర్యంలో ప్రారంభయ్యాయి.కొలచిన వారికి కొంగుబంగారం మాతల్లి అంటు భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు.ఆనంతరం మంజీరా నదిలో నుండి కుండలలో నీరు తీసుకుని వెళ్ళి అమ్మవారికి జలాభిషేకం చేశారు.జ్వాలా కిరిటంతో విరాజిల్లుతున్న అమ్మవారు భక్తులకు 9 అడుగులు 18 చెతులతో దర్శనమిచ్చింది.అమ్మవారికి భక్తులు దూప , దీప , ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవాలకు భక్తులు మెదక్ , రంగారెడ్డి , సంగారెడ్డి , సిద్దిపేట , హైదరాబాద్ నుండే కాకుండా మహారాష్ట్ర , కర్ణాటక , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి తరలివచ్చారు.దీంతో భక్తులు అధికంగా రావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు రద్దిగా మారాయి.వచ్చిన భక్తులకు చాముండేశ్వరి శాక్త మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



ఆలయంలో రద్దీగా ఉన్న భక్తులు





కులరాజకీయాలతో కాలం వెల్లదీస్తున్న ప్రభుత్వం

– గొర్రెలు, బర్రెలు కాదు ఉద్యోగాలు కావాలి

– డిసిసి జనరల్ సెక్రటరీ మీసం నాగరాజు

చిన్నకోడూరు, జనవరి 6, మనం న్యూస్‌: రాష్ట్ర ప్రభుత్వం కులాలు, మతాలు, వర్గాలను విభజించి పాలన కొనసాగిస్తున్నారు తప్ప అభివృద్ధిలో ఎలాంటి మార్పు లేదని డిసిసి జనరల్ సెక్రటరీ మీసం నాగరాజు మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో అసువులు బాసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకోవడానికి కారకులైతే బంగారు తెలంగాణ అంటూ కేసీఆర్ తన కుటుంబాన్ని బంగారంగా మార్చుకుంటున్నారన్నారు. బంగారు తెలంగాణ పేరిట కోట్ల రూపాయలు సంపాదించుకుంటూ ముఖ్యమంత్రి కుటుంబమే అభివృద్ధి చెందుతుంది తప్ప రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని నమ్మబలికి గొర్రెలు, బర్రెలు, చేపలు అంటూ కాలం వెల్లదీస్తున్నారు తప్ప విద్య, ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. యువత, విద్యార్థులు రాష్ట్రం కోసం పోరాటం చేసింది గొర్రెలు, బర్రెల కోసం కాదని, ఉద్యోగ అవకాశాల కల్పనకోసమే అన్నారు. వెంటనే డిఎస్సీ, గ్రూప్స్ నోటిఫికేషన్ వేయాలని డిమాండ్ చేశారు. బంగారు తెలంగాణ పేరు చెప్తూ అప్పుల, తాగుబోతుల తెలంగాణగా రాష్ట్రాన్ని మార్చుతున్నారని



దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధిచెందుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసి ప్రతి నిరుద్యోగికి 3 వేల నిరుద్యోగ భృతిని చెల్లించి వారిని ఆదుకుంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నమూండ్ల వినోద్, మీసం మహేందర్, ప్రభాకర్‌రెడ్డి, రాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

రైతులకు స్పింక్లర్ల పంపిణీ

– ఎంపిపి కూర మాణిక్యరెడ్డి

చిన్నకోడూరు, జనవరి 6, మనం న్యూస్‌: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు రైతుల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారని ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అన్నారు. శనివారంనాడు గోనెపల్లి గ్రామంలో ఏఎంసి ఛైర్మన్ కుంట వెంకట్‌రెడ్డితో కలిసి రైతులకు స్ప్రింక్లర్ల సెట్‌లను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతు కళ్లలో సంతోషం చూడడానికి, బీడువారిన భూములను సస్యశ్యామలం చేయడానికి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించుకుంటున్నామన్నారు. రంగనాయక సాగర్‌పూర్తయితే మండలం మొత్తం హరితవర్ణాన్ని పులుముకుంటుందన్నారు. వ్యవసాయానికి 24 గంటల కరెంటును అందిస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మన్ ముక్కిస సత్యనారాయణరెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ మూర్తి బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

-గ్రామ పంచాయతి భవనానికి భూమి పూజ

మండల పరిధిలో విఠలాపూర్ గ్రామంలో నూతన పంచాయతి భవనానికి ఎంపిపి కూరమాణిక్యరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం అభివృద్ధిచెందితేనే త్వరితగతిన రాష్ట్రం అభి



స్ప్రింక్లర్లు పంపిణీ చేస్తున్న ఎంపిపి

వృద్ధిచెందుతుందన్నారు. మంత్రి హరీష్‌రావు ప్రతి గ్రామానికి నూతన గ్రామ పంచాయతిల నిర్మాణాలకు నిధులను మంజూరు చేసారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుచ్చకాయల సురేందర్‌రెడ్డి, ఎంపిటిసి, ఏఎంసి ఛైర్మన్, పిఎసిఎస్ ఛైర్మన్‌లు, టీఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రైతులకు వరి సాగుపై అవగాహన

– అధిక దిగుబడులు ఎలా సాధించాలి

కల్హేర్, జనవరి 6, మనం న్యూస్‌: మండల కేంద్రమైన మార్డి గ్రామపంచాయతీలో శనివారం రోజు రైతులకు వరి వండగములు పండించే విధానము పురుగుమందులు వాడడం, ఏరువులు ఏ మోతాదులో వాడడం, దుక్కిలి సారియైన సమయంలో సేంద్రియ ఎరువులను చల్లి కాలియ దున్నడంవంటి ఆంశాలపై ఈ రోజు శనివారం రైతులనుద్దేశించి ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్. కరుణాకర్ రెడ్డి పలు ఆంశాలపై రైతులకు సూచనలు ఇచ్చారు. రైతులు అధికమోతాదులో రసాయానిక ఎరువులు, రసాయానిక క్రిమి సంహారక మందులు అవగాహన లోపం వలన ఎక్కువ మోతాదులు వాడుతున్నారు. మోతాదు మించి రసాయానికి ఎరువులను వాడటం మంచిదికాదు. స్థానికంగా ఎఓ వ్యవసాయాధికారులను సంప్రదించి మనంవేసే పంటపై వివరములను తెలుపుకొని విత్తకోవడం నాటు వేసుకొవడం మంచిదన్నారు. ఈ లాంటి పద్ధతులను పాటించినచో అధిక లాబడి సాధించి రైతులు లాభపడుతారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖాధికారి సంగమేశ్వర్, శాంతి, ఆత్మ ఛైర్మన్ శ్రీరాం దీలిప్ కుమార్, ఎంపిపి జమున బాయి, స్థానిక సర్పంచ్ చిటి బాయి, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు కృష్ణరెడ్డి, స్థానికులు, రైతులు పాల్గొన్నారు.



రైతు శిక్షణ శిభిరంలో ఆత్మ సౌజన్యంపై అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి

ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శీతాకాల శిబిరం



మిరుదొడ్డి, జనవరి 6, మనం న్యూస్‌: మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శీతాకాల శిభిరాన్ని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6-12వ తేది వరకు ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో గ్రామంలో శీతాకాల శిభిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో మండలంలో ఏదో ఒక గ్రామాన్ని ఎంచుకొని గ్రామంలోని ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన, గ్రామంలో శ్రమదానం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్‌తోపాటు కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్ లీక్

– వృథాగా పోతున్న మంచి నీరు



మిరుదొడ్డి, జనవరి 6, మనం న్యూస్‌: అధికారుల నిర్లక్ష్యంతో మండల పరిధిలోని అల్వాల గ్రామ శివారులో మిషన్ భగీరథ పైప్‌న్ లీక్ కావడంతో గత నాలుగు రోజుల నుండి మండల పరిధిలోని లింగుపల్లి, మల్లుపల్లి, రుద్రారం



గ్రామాల్లో నీటి ఎద్దడి నెలకొంది. మిషన్ భగీరథ పైప్‌లైన్ వేయడంతో ఇంతకు ముందు వచ్చిన నీళ్ళు కూడా రావడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఇంటింటికి నీరందేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మిషన్ భగీరథ పైప్ లైన్ అధికారుల నిర్లక్ష్యంతో గ్రామాల్లో ఉండే ప్రజలకు నీరందక నీరుగారిపోతుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పలు పథకాలు కింది స్థాయిలో కూడా అమలుజరిగినట్లయితే ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజలు వేడుకుంటున్నారు.

టోర్నమెంటా లేక వారాంతపు సంతనా?

నారాయణఖేడ్, జనవరి6, మనం న్యూస్‌:

ప్రజల సౌకర్యార్థం కోసం, రోజురోజుకు పెరుగుతున్న జన సమూహాన్ని తట్టుకునేందుకు ఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి వారాంతపు సంతను రాజీవ్‌చౌరస్తా నుంచి తొలగించి క్రీడా మైదానం, రైతుబజార్ ఆవరణలోకి మార్చిన సంగతి విధితమే. క్రీడా మైదానంలో కేవలం ఆటలు మాత్రమే ఆడాలంటూ స్వర్గీయ శివరావుశెట్కార్ జ్ఞాపకార్థం కోసం మాజీ ఎంపీ సురేష్‌శెట్కార్ ఈ నెల 8న నుంచి నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్‌ను క్రీడా మైదానంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వారాంతపు సంత క్రీడా మైదానంలోకి మార్చినప్పటి నుంచి పోలీసుల సహకారంతో పట్టణంలోకి ఆటోలను కూడా రానివ్వకుండా కేవలం మంగళవారం రోజు మాత్రమే రైతుబజార్ పరిసర ప్రాంతాలకు రావాలని చేసిన ప్రయత్నాల ఫలితంగా ప్రస్తుతం పట్టణంలో రద్ది లేకుండా ఉంటుంది. గత మూడు రోజులుగా సోషల్ మీడియాలో శివరావుశెట్కార్ క్రికెట్ టోర్నమెంట్ స్థానిక తహాశీల్‌గ్రౌండ్‌లో నిర్వహిస్తామంటూ హల్‌చల్ చేస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోను వారాంతపు సంత చౌరస్తాలో కాకుండా తహాశీల్‌గ్రౌండ్‌లో నిర్వహించి తీరుతానంటూ ఎమ్మెల్యే పట్టుబట్టి కూర్చున్నారు. సోమవారం నుంచి ప్రారంభించాలనుకునే క్రికెట్ టోర్నీ తహాశీల్‌గ్రౌండ్‌లో నిర్వహిస్తారా? వారాంతపు సంతను నిర్వహిస్తారా? అని ఖేడ్ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

సంక్షేమ పథకాన్ని పొందిన ప్రభుత్వ ఉద్యోగిపై చర్య తీసుకోవాలి

నారాయణఖేడ్, జనవరి6, మనం న్యూస్‌: ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహించి రిటైర్డ్ పొందిన ఉద్యోగి దారిద్ర్యరేఖకు దిగువన ఉండే పేదలకు అందజేసే సంక్షేమ పథకాన్ని పొందినందున అతనిపై చర్య తీసుకోవాలంటూ సీపీఎం ఆధ్వర్యంలో శనివారం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు చిరంజీవి మాట్లాడుతూ తెల్లరేషన్‌కార్డు కలిగి ఉన్న పేదలకు రాష్ట్ర ముఖ్యమంత్రి అందిస్తున్న కల్యాణలక్ష్మీ పథకాన్ని గతంలో ఖేడ్ రెవెన్యూ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఖేడ్ మండలం అంత్వార్ గ్రామానికి చెందిన శివరావుపాటిల్ తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని మోసం చేసి కల్యాణలక్ష్మీ పథకం ద్వారా మంజూరైన రూ.75116ల చెక్కును పొందారన్నారు. అర్హులైన పేద ప్రజలు పథకాల కోసం తహాశీల్దార్, ఆర్డీఓ కార్యాలయం చుట్టు తిరుగుతున్న పథకాలు అందడం లేదన్నారు. ఇప్పటికైన అధికారులు దర్యాప్తు జరిపి తప్పుడు సమాచారంతో సంక్షేమ పథకాన్ని పొందిన వ్యక్తిపై చర్య తీసుకొని కేసు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రవి, నర్సింలు, జలీల్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక సేవలో ముందుండాలి

– సిసి పల్లె గ్రామ సర్పంచ్ భీంరెడ్డి మల్లారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ భీంరెడ్డి మల్లారెడ్డి

కోహెడ, జనవరి 6, మనం న్యూస్‌: ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు సామాజిక సేవలో ముందుండాలని సిసిపల్లె గ్రామసర్పంచ్ భీంరెడ్డి మల్లారెడ్డి అన్నారు.మండలంలోని చెంచల్‌చెర్వుపల్లి గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సౌజన్యంతో ఎన్.ఎస్.ఎస్.ప్రత్యేక శీతకాల శిభిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామసర్పంచ్ భీంరెడ్డి మల్లారెడ్డి హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలను వివిధ కార్యక్రమాల పై చైతన్యపరచాలని ఆయన తెలిపారు.విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత,అక్షరాస్యత,మూఢ నమ్మకాల పై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి,ఎన్ఎస్ఎస్ పివో వడ్డెపల్లి రాజమౌళి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ నాయక్,మాజీ సర్పంచ్ కోటేశ్వరచారి,తెరాస మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్,అధ్యాపకులు కోతి యాదగిరి,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రశాంత్,అమరేందర్,సోని,పవన్ తదితరులు పాల్గొన్నారు.

డిప్లొమా మైనింగ్ విద్యార్థులకు బీటెక్, ఎంటెక్‌లో తీవ్ర అన్యాయం

- ఆందోళనలో వేల సంఖ్యలో విద్యార్థులు
- వినతులు పట్టని మంత్రులు
- దృష్టిసారించని ప్రభుత్వం

మంచిర్యాల, జనవరి 6, (మనం న్యూస్) : తెలంగాణ ప్రభుత్వం డిప్లొమా మైనింగ్ చేసే విద్యార్థులకు బిటేక్‌లో సీట్లను కుదించి కేవలం రాష్ట్రవ్యాప్తంగా 12 సీట్లనే కేటాయించడం తీవ్ర అన్యాయమని డిప్లొమా మైనింగ్ చేసే విద్యార్థులు వాపోవుచున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మైనింగ్ డిప్లొమా విద్యార్థులు ఎంతో మంది చదువుతున్నారో, అంతే క్రమంలో బిటేక్‌లో సీట్లను కేటాయించగా, తెలంగాణ ప్రభుత్వం బిటేక్ మైనింగ్ సీట్లను 12కే కుదించడం పట్ల విద్యార్థులు జీర్ణించుకోలేకపోవుచున్నారు. డిప్లొమా మైనింగ్ చదివి ఇతర కోర్సులలో చేరేందుకు మొగ్గ చూపకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు నిరుద్యోగులుగా మారుచున్నారు. డిప్లొమా మైనింగ్ చేసే విద్యార్థులకు ఉద్యోగాలు లభించకపోవడం వల్ల ఇటు పై చదువులు చదవలేక. అటూ ఉద్యోగం దోరకకా నానా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మైనింగ్ చదివితే, ఉద్యోగం దొరుకుతుందని, కొండంతా ఆశతో ఎదురూచూస్తున్న తల్లిదండ్రుల ఆశలు నిరాశలవుచున్నాయి. రాష్ట్రంలో ఇప్పటి వరకు మైనింగ్ ఎంటేక్ కాళాశాలలను పునరుద్ధరించకపోవడంతో డిప్లొమా బిటేక్ చదివి విద్యార్థులకు బోధించేందుకు తగిన లక్చరర్లు లేక ఎంటేక్ కళాశాలలను ఏర్పాటు చేయడం లేదని విద్యార్థులు వాపోవుచున్నారు. ముఖ్యమంగా కోల్‌బెల్ట్ ప్రాంతాలైన బెల్లంపల్లి, గోదావరిఖని, కొత్తగూడెం, ఇల్లందు తదితరప్రాంతాలలో ఎక్కువ మంది విద్యార్థులు మైనింగ్‌డిప్లొమానే ఎంచుకోవడం గమనార్హం. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం మైనింగ్ బిటేక్‌సీట్లను పెంచకపోవడం మైనింగ్ కళాశాలల రిజిస్ట్రేషన్ రద్దు చేయడంతో విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్యగోచరంగా మారింది. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాలలో బిటేక్ మైనింగ్ సిట్లు యాథాతదంగా ఉండగా, మన రాష్ట్రంలో మైనింగ్ సీట్లను కుదించడం వల్ల బిటేక్ మైనింగ్ చదివే విద్యార్థులకు ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లి లక్షలాది రూపాయాలు ఫీజులు చెల్లించాల్సి వస్తుంది. ఈ విషయాన్ని తట్టుకోలేని తల్లిదండ్రులు ఏటు పాలుపోలేకపోతున్నారు. ఇది వరకు ఇట్టి విషయంలో రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరికి, కేంద్ర విద్యాశాఖ మంత్రికి మైనింగ్, డిప్లొమావిద్యార్థులు అనేక సార్లు వినతి పత్రాలు


సీఎం కు వినతి పత్రాలు అందజేస్తున్న దృశ్యాం

అందజేసినప్పటికి ఫలితం లేకపోయిందని వాపోవుచున్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి బిటేక్ డిప్లొమావిద్యార్థుళు 3 సార్లు చదువులు పూర్తిచేసుకోని రోడ్లపైనే ప్రదర్శనలు చేయుచున్నారు. ఏడాదికి సుమారు 1527 మంది విద్యార్థులు నిరుద్యోగులుగా మారుచున్నారు. ఈ విషయంపై విద్యార్థులు తెలంగాణ రాష్టంలో అన్ని ప్రాంతాలలో వినతులు అందించనప్పటికి పట్టించుకోవడం లేదని వాపోవుచున్నారు. ఇట్టి విషయంలో కోల్‌బెల్ట్ ఎన్నికలు జరిగే సమయంలో స్వయంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కవితకు సైతం మైనింగ్ బిటేక్ సీట్లు కల్పించాలని విన్నవించినప్పటకి ఫలితం శూన్యం అయ్యింది. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆరే ఈ విషయాన్ని పరిశీలించి, మైనింగ్ డిప్లొమా చదివే విద్యార్థులకు న్యాయం చేయాలని, విద్యార్థి లోకం డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో విద్యార్థులు చేయబోయే పోరాటాలకు తెలంగాణ ప్రభుత్వమే భాద్యత వహించాల్సి వస్తుందని, మైనింగ్ డిప్లొమా విద్యార్థులు తెలియజేస్తున్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బిటేక్‌లో మైనింగ్ సీట్లను పెంచి విద్యార్థిలోకాన్ని ఆదుకోవాలని కోరారు. ఇట్టి విషయంలో తెలంగాణ టెక్నికల్ స్టూడెంట్స్ ఫెడరషన్ (టిఎస్ఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్రంలో సాంకేతిక విద్యాశాఖమంత్రి శిక్షణ సెక్రెటరీ డి.వెంకటేశ్వర్‌రావు, ఆర్‌జెడి ఎల్లయ్య, తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, ఉన్నత విద్యాశాఖ మంత్రి పాపిరెడ్డి, కేంద్రంలో మానవ వనుల శాఖ మంత్రి కె.కె.శర్మ, ఎఐసిటి వైస్ పూనియాకు సైతం వినతి పత్రాలు అందించనప్పటికి ఇంత వరకు ఏ విధమైన స్పందన లేదని విద్యార్థులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టం చేయకపోవడంతో విద్యార్థులు అనేకమైన వ్యసనాలకు లోనవుతున్నారు. ఇంతా కీలకమైన విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం విద్యావ్యవస్థపై వారికి ఉన్న నిర్లక్ష్యానికి అద్దం పట్టినట్లు కనబడుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యావ్యవస్థను పటిష్టం చేసి, ఉపాధిని కల్పిస్తానని చెప్పిన ప్రభుత్వం మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి.

రాష్ట్రంలో 15 నుండి 20 మైనింగ్ ఇంజనీరింగ్ కళాశాల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయడంతో ఉన్న నాలుకకు మందు పెడితే కొండ నాలుక ఉడిపోయినట్లుగా అయినందని పలువురు చెప్పుకుంటున్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం మైనింగ్, బిటేక్, ఎంటెక్ ఇంజనీరింగ్ కళాశాలలను పునరుద్ధరించాలని విద్యార్థి లోకం కోరుకుంటుంది.

బిటేక్ మైనింగ్ సీట్లను పెంచి ప్రభుత్వం ఆదుకోవాలి... టిఎస్ఎఫ్

రాష్ట్రంలో డిప్లొమా మైనింగ్ చదివే విద్యార్థులకు బిటేక్‌లో సీట్లను పెంచి ఆదుకోవాలని టెక్నికల్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు మేకల అక్షయ్ కుమార్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంతోష్ పాండే కో-ఆర్డినేటర్ పూదరి శ్రీకాంత్‌లు డిమాండ్ చేశారు. ఏడాదికి సుమారు 3 వేల మంది ప్రభుత్వ, ప్రైవేటు డిప్లొమా మైనింగ్ కళాశాలలో విద్యాను అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికి 3 బ్యాచ్‌లు సుమారు 9 వేల మంది విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్యగోచరంగామారిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిప్లొమా, మైనింగ్ చదివే విద్యార్థులకు బిటేక్‌లో తగినంతగా సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.


డిప్యూటి సీఎం వినతి పత్రాలు అందజేస్తున్న దృశ్యాం

మైనింగ్ డిప్లొమా విద్యార్థులకు బిటేక్‌లో సీట్లు పెంచాలి... న్యూ ఇండియా పార్టీ డిమాండ్

మైనింగ్ డిప్లొమా చదివే విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం బిటేక్‌లో తగినంతగా సీట్లు కేటాయించాలని న్యూ ఇండియాపార్టీ జాతీయ అధ్యక్షులు జె.వి.రాజు, కార్యదర్శి వి.అశోక్‌లు డిమాండ్ చేశారు. మైనింగ్ డిప్లొమా చదివే విద్యార్థులు భవిష్యత్తును ప్రభుత్వమే దెబ్బతిస్తుందని ఆవదేన వ్యక్తం చేశారు. ఒక ఏడాదికి వేలాది మంది మైనింగ్ చదివే విద్యార్థులు విద్యను పూర్తి చేసుకోగా, కేవలం 18 సీట్లకే కుదించి, వారి జీవితాలతో ఆడుకుంటుందని వారు అన్నారు. ఇటువంటి పరిస్థితి విద్యార్థులకు ఎదురుకావడం దురదృష్టకరమని అన్నారు. బిటేక్ మైనింగ్ సీట్లు కేయింపు కోసం జరిగే పోరాటాలలో తమ పార్టీ విద్యార్థులకు అండదండలుగా ఉంటుందని పేర్కొన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, డిప్లొమా మైనింగ్ చదివే విద్యార్థులకు బిటేక్‌లో తగినంతగా సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఎంటెక్ కళాశాలలు ఏర్పాటు చేయనందున భోదనకు ఇబ్బంది... రాయమల్లు లెక్చరర్

తెలంగాణ ప్రభుత్వం డిప్లొమా మైనింగ్ కోర్సులను ప్రవేశ పెట్టి, బిటెక్, ఎంటెక్ కోర్సులను రాష్ట్రంలో ఏర్పాటు చేయనందున బిటెక్ విద్యార్థులకు బొధించడంలో సిబ్బంది కరువవుతున్నారని పేర్కొన్నారు. బిటెక్ డిప్లొమా విద్యార్థులకు బొధకులు లేరనే నేపంతో తెలంగాణ ప్రభుత్వం బిటెక్ మైనింగ్ కళాశాలల రిజిస్ట్రేషన్‌లను రద్దు చేయడం జరిగిందన్నారు. బిటెక్ మైనింగ్ విద్యార్థులకు న్యాయం జరుగాలంటే ఎంటెక్ మైనింగ్ కోర్సులను ప్రవేశ పెట్టినట్లు అయితే బోధన సిబ్బంది కరువు ఉండదని అన్నారు. ఈ విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని తెలంగాణలో బిటెక్, ఎంటెక్ కళాశాలను నెలకొల్పాలని కోరారు.

యువతకు ఉపాధి, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి

ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాల, జనవరి 6, (మనం న్యూస్) :

నియోజకవర్గంలో యువతకు ఉపాధి, ప్రజల మౌళిక సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తామని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పేర్కొన్నారు. మంచిర్యాల పట్టణంలో 9, 10 వార్డుల్లో శనివారం ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఎక్కువ మంది ప్రజలు తమ పిల్లలకు ఉపాధి కల్పించాలని, వార్డులోని డ్రైనేజీ వ్యవస్థ బాగాలేదని, విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. అదే విధంగా తమ పిల్లలు ఉన్నతమైన చదువులు చదివి, ఉద్యోగం లేక ఉపాధి దొరకడం లేదన్నారు. అదే విధంగా కొంత మంది తమకు ఇండ్లులేవ ని, ఇండ్ల స్థలాలు ఇప్పించాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు చదువుకున్న యువత కోసం తెలంగాణ ప్రభుత్వం ఉపాధి కల్పించడంలో కృషి చేస్తుందన్నారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను బాగుచేయాలని అప్పటికప్పుడే సంబంధిత శాఖల అధికారులకు చరవాణీ ఆదేశాలను జారీ చేశారు.

ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ మామిడిశెట్టి వసుంధర, వైస్ చైర్మన్ నల్లా శంకర్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ యాదగిరి రావు, కౌన్సిలర్లు పానగంటి రామాదేవి-శ్రీనివాస్, తోట తిరుపతి, దెబ్బటి శ్రీనివాస్, సూపర్ బజార్ అధ్యక్షులు ఎర్రం తిరుపతి, మాదం శెట్టి సత్యనారాయణ, పట్టణ


సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

అధ్యక్షులు గాదె సత్యం, అంజయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ మాదిగను విడుదల చేయాలని తహసీల్దార్‌కు వినతి



కాల్వశ్రీరాంపూర్,మనం న్యూస్ః ఎంఆర్‌పిఎస్ వ్యవసాయ స్థాపకుడు మందకృష్ణ మాదిగను వేంటనే చంచల్‌గూఢ జైలు నుండి వేంటనే బేషరత్‌గా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్ నాయకులు శనివారం తహశీల్దార్ రాంమోహన్‌కు వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 24సంవత్సరాల నుండి శాంతియుతంగా ఎంఆర్‌పిఎస్ వర్గీకరణ కోసం నిరంతర కృషి చేస్తున్న నాయకున్ని అరెస్ట్ చేయడం అప్రజస్వామీకమాన్నారు.వేంటనే అక్రమంగా పేట్టిన కేసులను ఎత్తివేచి వేంటనే జైలునుండి విడుదల చేయాల ని,మందకృష్ణకు ఏహని జరిగిన అది ప్రభుత్వ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల రాజేందర్,విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు చల్లా రాయమల్లు,నాయకులు ఈర్లశ్రీనివాస్,మంథనిరామస్వామి పాల్గోన్నారు.

కొండపాకలో ఏం జరిగింది?

–అనిశ్చితికి తెరపడేదెప్పుడు?

–శిక్ష పడాల్సిందేనంటున్న దళిత వర్గాలు

కొండపాక, జనవరి 6, మనం న్యూస్ః గత వారం రోజుల క్రితం జరిగిన గొడవల్లో మండల కేంద్రమైన కొండపాకలో రాజకీయ అనిశ్చితి నెలకొంది. డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి దళితులపై దాడి చేశారనే ఆరోపణతో జిల్లాలోని వివిధ మండలాలలో దిష్టిబొమ్మను దహనం చేస్తున్నారు.

–అసలు కొండపాకలో జరిగిందేమిటి?

గత వారం రోజుల క్రితం గ్రామానికి చెందిన సంపత్, బర్రె శ్రీనులు తాగిన మైకంలో దేవేందర్‌రెడ్డితోపాటు ఇతరులను దూషించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలుపుతున్నారు. చెప్పడానికి వీలులేని విధంగా తిట్టిన ఇరువురిని ఎందుకు తిట్టారనే నెపంతో గ్రామస్థుల మధ్యలో వీరిరువురిని పిలిపించి పంచాయతి నిర్వహించారు. పంచాయతిలో సైతం రాజీ కుదరకపోవడంతో పెద్దమనుషులను కోరుకున్నారు. పంచాయతికి సంపత్ హాజరు కాకపోవడంతో ఆగ్రహించిన బిసి వర్గం వారు బర్రె శ్రీనుపై ఆరోపణలు సంధించారు. కోపంలో ఊగిపోయిన బర్రె శ్రీను విపరీతార్థాలతో దూషించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలుపుతున్నారు. అందులో భాగంగానే అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు బర్రె శ్రీనుపై దాడి చేశారు. ముందుగా బర్రె శ్రీనే దాడి చేసినట్లు బిసి వర్గాల వాదిస్తున్నాయి. దళితులపైదాడి అనే నెపంతో దళిత సంఘాలు ఆందోళన చేయడం మంచిది కాదని వివిధ వర్గాల ప్రజలు అంటున్నారు. ముందుగా దళితులే తిట్టి తిరిగి దళితులను దూషిస్తున్నారనే నెపంతో రాజకీయ లబ్ధి పొందాలనే ఓ వర్గం ఆలోచనతో గొడవలను లేపుతున్నట్లు గ్రామానికి చెందిన పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

–రాజకీయ లబ్ధి కోసమే ఆరోపణలు

రాజకీయంగా చిట్టి దేవేందర్‌రెడ్డి ఎదుగుదలను చూసి ఓర్వలేక స్వంత పార్టీకి చెందిన ఓ వర్గం వారు గొడవలు సృష్టిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాజకీయంగా దేవేందర్‌రెడ్డిని ఎదుర్కోలేకనే ఆరోపణలకు పూనుకుంటున్నారన్నారు. గత పది సంవత్సరాల క్రితము తెలుగుదేశం పార్టీలో ఉన్న దేవేందర్‌రెడ్డి ఒంటిచేత్తో టిడిపిని గెలిపించి ఎంపిపి సీటును కైవసం చేసుకొని తన సత్తా చాటుకున్నారు. 2014 ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉండిఅత్యధిక స్థానాలు ఎంపిటిసిలు, జెడ్పిటిసి స్థానంతోపాటు ఎంపిపి స్థానాన్ని చేజిక్కించుకున్న దేవేందర్‌రెడ్డిని బహిరంగంగా ఎదుర్కోలేకనే చీకటి రాజకీయాలకు పూనుకుంటున్నారని అన్నారు. స్వంత ఖర్చులతో గ్రామానికి చెందిన రెండు ఎంపిటిసి స్థానాలను, సర్పంచ్ స్థానాన్ని ఎస్సీలకు కేటాయించడంతో స్వంత ఖర్చులతో వారిని గెలిపించుకున్నారు. గత మూడురోజుల క్రితం సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు దేవేందర్‌రెడ్డి వివాదరహితుడని, అలాంటి వారిపైన అభాండాలు వేయడం తగదని తీర్మాణించారు. దీనినిబట్టి చూస్తే కావాలనే దేవేందర్‌రెడ్డిపై ఆరోపణలు వేస్తున్నట్లు మండల వ్యాప్తంగా టీఆర్ఎస్ నాయకులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

–లింగారావు (టీఆర్ఎస్ నాయకులు వెలికట్ట)



ఎవరికి ఆపద వచ్చినా కుల, మతాలకు అతీతంగా ఆదుకునే దేవేందర్ అన్నను విమర్శించడం మానుకోవాలన్నారు. ఎక్కడికి వెళ్ళినా, ఎవరితో ఉన్నా తన వద్ద అన్ని కులాల వారు ఉంటారని ఆయన అన్నారు.

–బూర్గుల సురేందర్‌రావు (టీఆర్ఎస్ నాయకుడు)



దేవేందర్‌రెడ్డికి కులమే లేదు. రెడ్డి కులంలో పుట్టినప్పటికీ ఏ కులం వారు పిలిచినా, ఏ మతం వారు పిలిచినా వారి ఇంటికి వెళ్ళి పలకరించే తత్వం దేవేందర్‌రెడ్డిది అని, అలాంటి వ్యక్తిపై అభాండాలు మానుకోవాలని సురేందర్‌రావు అన్నారు. ఓ వర్గం వారు తమకు గిట్టకనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు.

– బూర్గుల మల్లవ్వ (ఎంపిటిసి వెలికట్ట)



దేవేందర్‌రెడ్డి కులాలకు అతీతుడు. కుల, మత తారతమ్యాలు లేకుండా అందరినీ కలుపుకుపోయే గుణం దేవేందర్‌రెడ్డికి ఉందని, అలాంటి వాడిపై కులం పేరుతో దూషించడం, అభాండాలు వేయడం తగదని అన్నారు. ఏ కులం వారు పిలిచినా భోజనానికి వచ్చే తత్వం ఉన్న దేవేందర్‌రెడ్డి దళితులను దూషించాడనడం నిరాధారమైనదని ఆమె అన్నారు.

సొసైటీ స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తే ఊరుకోం



సొసైటి స్థలాన్ని పరిశీలిస్తున్న డిసిఓ వెంకట్ రెడ్డి


టేక్మాల్ , జనవరి 6 , మనం న్యూస్ , సహకార సంఘానికి మండల కేంద్రంలో మూడు ఎకరాల 35 గుంటల స్థలం ఉందని ఆ స్థలాన్ని ఎవరైనా కబ్జా చేయాలని చూస్తే కేసులు నమోదు చేయిస్తామని డిసిఓ వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.శనివారం సొసైటి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.టేక్మాల్ సొసైటి ఏర్పడి 55 సంవత్సరాలు అవుతుందని 1963లో ఆ స్థలాన్ని సొసైటి ధ్వారా కొనుగోలు చేసి రైస్‌మిల్లుని స్థాపించడం జరిగిందన్నారు.కొన్ని సాంకేతిక సమస్యలతో రైస్‌మిల్లు మూతపడిందన్నారు.అట్టి స్థల విషయంలో స్థానికులు కొందరు కావాలని స్థలం విషయాన్ని వివాధ స్పదం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఆ భూమి కంచే ఏర్పాటు చేసి రైతుల కోసం రెండు గోదాములను నిర్మించనున్నట్లు తెలిపారు.ఆయన వెంట పిఏసియస్ చైర్మన్ యశ్వంత్ రెడ్డి , సిఓ వేణుగోపాల్ , డైరేక్టర్లు గోవింద చారి , యాదయ్య , నాయకులు శివకుమార్ , సాయిలు తదితరులున్నారు.

'మనం' దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

బోయినపల్లి, జనవరి 6, మనం న్యూస్ః బోయినపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మనం తెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బోయినపల్లి ఎంపీపీ సత్తినేని మాధవ్ మాట్లాడుతూ మనం పత్రిక సమాజంలోని చెడును వెలికితీస్తుందని, అతితక్కువ సమయంలోనే ప్రజల ఆదరణ పొందుతుందని ప్రతీ రోజు నేను మనం పత్రికను తప్పకుండా చదువుతానని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో మనం మరింత ప్రజల ఆదరణ పొందాలన్నారు. సమాజంలో మంచి, చెడును ప్రజలకు తెలియజేస్తే తప్పుచేసిన వారిని ప్రశ్నించే హక్కు కేవలం పత్రికా రంగానికే ఉందన్నారు.

బీసీలపై చిన్న చూపు చూస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

సంగారెడ్డి, జనవరి 6, మనం న్యూస్ః బిసి లనుపై చిన్న చూపు చూస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, స్వతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు అయిన బిసి లను రాజకీయంగా ఎదగనీయడం లేదని బిసి ఐక్య సంఘర్షణ సమితి తెలంగాణ సమితి ఆధ్వర్యంలో శనివారం బిసి నూతన కార్యవర్గం ఏన్నిక జరిగాయి. ఈ సందర్భంగా బిసి ఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. ప్రశాంత్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంకును దోచుకుంటున్నారని, జనాభా లేక్కల ప్రకారం 50 శాతం ఉన్న బిసిలు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లను కల్పించాలని, విద్యా ఉద్యోగ రంగలలో ప్రమోషన్లు కల్పించాలని, కుల వృత్తులు వారికి బ్యాంకు కాంసెటు లేకుండా కార్పోరేషన్ నుండి నేరుగా చెక్కులు మంజూరు చేయాలని బిసి ఐక్య సంఘర్షణ సమితి డిమాండ్ చేస్తుంది. సంగారెడ్డి నూతన కార్యవర్గంలో నియామకంలో సంగారెడ్డి పట్టణంలోని నారాయణ రెడ్డి కాలనికి చెందిన ఎం. విఠల్ నాయి ని పట్టణ ప్రధాన కార్యదర్శిగా, అదే విధంగా చింతల్ పల్లి గ్రామానికి చెందిన మొహమ్మద్ నజీర్ ఆహ్మద్‌ను సంగారెడ్డి పట్టణ కార్యదర్శిగా బిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. ప్రశాంత్ యాదవ్ వారిని నియమించి నియమకపత్రం ఇవ్వడం జరిగింది.



నియామక పత్రాలను అందజేస్తున్న బిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. ప్రశాంత్ యాదవ్

ఎస్టీయు క్యాలెండర్ ఆవిష్కరణ

టేక్మాల్ , జనవరి 6 , మనం న్యూస్ , ఎస్టీయు 2018 నూతన సంవత్సర క్యాలేండర్‌ను ఎస్టీయు టేక్మాల్ మండల అధ్యక్షులు రాజు పవార్ , ప్రదానోపాధ్యాయులు మిస్బావోద్దిన్‌లు ఆవిష్కరించారు.శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎస్టీయు జిల్లా ఉపాధ్యాయ సంఘం క్యాలేండర్‌ను తోటి ఉపాద్యాయులతో కలిసి ఆవిష్కరించి క్యాలేండర్‌లను అందరికి అందచేశారు.ఎస్టీయు ఉపాధ్యాయ సంఘం అందరికి అందుబాటులో ఉంటు సమస్యలు పరిష్కరించడంలో మీ ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు సుభాష్ , కాంతయ్య , సర్వన్ , ఆస్గర్ హుసేన్ , మాదవ చారి , మిరాజ్ రెడ్డి , నర్సమ్మ , నీరజ , సమీన భేగంలు పాల్గోన్నారు.



ఎస్టీయు క్యాలేండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాద్యాయ సంఘం

భీమారం రైతు టీజేఏసీ గ్రామ కమిటి ఎన్నిక

భీమారం, జనవరి 6, (మనం న్యూస్) ః భీమారం మండల కేంద్రంలో జిల్లా రైతు ఎసిపి చైర్మన్ కొమ్ము అశోక్ యాదవ్, మండల ఎసిపి చైర్మన్ కట్కూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో భీమారం గ్రామ కమిటి ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా బానోత్ మధుకర్, ఉపాధ్యక్షుడిగా పెండాల్య మధుకర్, ప్రధాన కార్యదర్శిగా సుంకరి నారాయణ, కార్యదర్శిగా పొతాం సమ్మన్న, గౌరవ అధ్యక్షుడిగా ఎడ్ల నారాయణ, సలహాదారుగా పోటు మురళీధర్‌రెడ్డి, కోశాధికారిగా అనపర్తి మధుకర్‌లను ఎన్నుకున్నారు. జిల్లా రైతు జెఎసి చైర్మన్ అశోక్ యాదవ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం దొమపోటు కారణంగా వరి పండించే రైతులు తీవ్రంగా నష్టం వట్టిల్లిందని, అలాగే పత్తి పంటలో ఎర్ర గులాబీ తెగుల వల్ల నష్టపోయారని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం గిట్టుబాటు ధరని అందిస్తూ సబ్సిడిపై విత్తనాలని, ఎరువులని అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కోట శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి అవిడపు సురేష్, యూత్ చైర్మన్ నాగభూషణం లతో పాటు, రైతులు పాల్గొన్నారు.

మల్లన్నసాగర్‌లో 581 రోజులకు చేరిన దీక్షలు



దీక్షచేస్తున్న రైతులు

తొగుట, జనవరి 6, మనం న్యూస్ః మల్లన్నసాగర్ ముంపు గ్రామమైన వేములఘాట్‌లో రిలేనిరాహార దీక్షలు శనివారం 581వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వారి గ్రామంలో రెండు పంటలు పండే భూములు ఉన్నాయని, వాటిని ముంపునకు గురిచేస్తే వారి జీవనోపాధి కోల్పోతామని ఆవేదన వ్యక్తంచేశారు. వారి గ్రామాన్ని ముంపు నుండి తప్పించే వరకు వారి పోరాటాన్ని ఇలాగే కొనసాగిస్తామన్నారు. ఈ దీక్షలో జి. శ్రీశైలం, ఎస్. మల్లారెడ్డి, పి.మల్లేశం, కె. ఐలయ్య, కె. మల్లయ్య, పి. బాబులు పాల్గొన్నారు.

లింగాయత్‌సమాజ్ ఫంక్షన్‌హాల్‌కు రూ.10 లక్షలు


ఎమ్మెల్సీ ఫరిదొద్దిన్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలుపుతున్న దృశ్యం

జహీరాబాద్, జనవరి 6, మనం న్యూస్ః జహీరాబాద్ లింగాయత్ సమాజ్ కోసం పట్టణంలో 10 లక్షల రూపాయలతో ఫంక్షన్‌హాలు నిర్మించేందుకు టిఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ ఎమ్. ఫరిదోద్దిన్ తన నిధులు నుంచి పది లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ మేరకు పట్టణ లింగాయత్ సమాజ్ అధ్యక్షులు రాజశేఖర్ శెట్కార్ ప్రధాన కార్యదర్శి సుబాష్ ఉపాధ్యాక్షులు మజిజగ కిరణ్, సమాజ్ పెద్దలు నాగేంద్రప్ప మడివాలప్ప, బండప్ప బస్వరాజ్, సునీల్, బుచ్చప్ప, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్సీ నివాసంలో ఎమ్మెల్సీ ఫరిదోద్దిన్‌కు సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాజాత నిర్వహణ


ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న కళాకారులు

చేర్యాల, జనవరి 6, మనం న్యూస్ః తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాజాత నిర్వహించారు. శనివారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో సంక్షేమ పథకాలపై హరితహారం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, ఆసరా, ఆరోగ్య లక్ష్మి, అమ్మ ఒడి, కేసీఆర్, కళ్యాణ లక్ష్మి వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాజాత ఆధ్వర్యంలో జాగోరే రవి, తిన్నింటి రత్నం, ఎ. రవిందర్, పి. ప్రకాష్. ఎన్. రవి, కనకయ్య, ఎం. భార్గవి, కె. ఎల్లం, కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

మిగులు విద్యుత్ ఘనత బీజేపీదే

- కాంగ్రెస్ కోతలు-టీఆర్ఎస్ కూతల ప్రభుత్వాలు
- రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలనపై ప్రజా పోరాటం
- ఫిబ్రవరిలో మోదీ, అమిత్‌షా పర్యటనలు
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. లక్ష్మణ్


సమావేశంలో మాట్లాడుతున్న బిజేపి రాష్ట్ర అధ్యక్షులు

గజ్వేల్, జనవరి 6, మనం న్యూస్ః భారత దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాక ముందు 1800 గ్రామాలకు కరెంటు సౌకర్యం లేదని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే 1300 గ్రామాల్లో కరెంటు సౌకర్యం కల్పించిన ఘనత భారతీయ జనతా పార్టీదేనని, కాంగ్రెస్ పార్టీ కోతలప్రభుత్వం అయితే తెరాస పార్టీ కూతల ప్రభుత్వమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. లక్ష్మణ్ అన్నారు. శనివారం రోజు ప్రజ్ఞాపూర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో మిగులు విద్యుత్ వారి ఘనతే అని చెప్పుకుంటున్న తెరాస ప్రభుత్వం దేశంలో 17 రాష్ట్రాల్లో కూడా మిగులు విద్యుత్ రాష్ట్రాలు ఉన్నాయని, ఆ ఘనత భారతీయ జనతా పార్టీదేనని, దీనిపై ఏచర్చకైనా టీఆర్ఎస్ ప్రభుత్వం సిద్ధమా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల పేర్లు మారుస్తూ టీఆర్ఎస్ ప్రభుత్వం తామే ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగినప్పుడు మిగులు నిధులున్నా రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని, ఫిబ్రవరి మాసంలో తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున మోదీ, అమిత్ షా పర్యటనలు చేపటనున్నారని, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తామన్నారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన సంస్కరణలవల్లనే దేశ ఆర్థిక స్థితి పురోగతిచెందిందని, 2019 ఎన్నికల్లో బిజేపి అధికారంలోకి రావడానికి పల్లెపల్లెకు బిజేపి-గడప గడపకు మోదీ పథకాలు నినాదంతో బిజేపి పార్టీ ప్రచారం నిర్వహిస్తామని, ఎన్నికలు ఎప్పుడు ని ర్వహించినా భారతీయ జ న తాపార్టీ సిద్ధమని ఆ యన అన్నారు. అవినీతి కుంభకోణాలతో కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, కులాల పేరుతో రాహుల్‌గాంధీ నాయకులను అరువు తెచ్చుకొని గుజరాత్ ఎన్నికల్లో ప్రచారం నిర్వహించారని, అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ పార్టీ పగటి కలలు కంటున్నారని కాంగ్రెస్ పార్టీని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు భూ కుంభకోణాలు, అవినీతి స్కామ్‌ల పేరిట కాం గ్రెస్ పార్టీ నడిసంద్రంలో మునిగిన తెప్పలా కొట్టుమిట్టాడుతుందని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గర్భిణీ స్త్రీల పథకంలో 75% నిధులు కేంద్ర ప్రభుత్వానివేనని, రూ. 1 కిలో బియ్యం పథకంలో కిలోకు రూ. 24ల సబ్సిడీని కేం ద్ర ప్రభుత్వం భరిస్తుందని, రైతుల భీమా పథకం, డబుల్‌బెడ్‌రూంల ఇండ్ల నిర్మాణంలో 50% రాయితీ కేంద్రమే భరిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రధా నమంత్రి సడక్ యోజన పథకం ద్వారా రోడ్ల నిర్మా ణం కేంద్ర ప్రభుత్వమే చేపడుతుందని, ప్రాజెక్టుల నిర్మాణం కోసం కేంద్రం నిధులు మంజూరు చేస్తే తెలంగాణ ప్రభుత్వ నిధులతోనే నిర్మాణాలు చేప డుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని తెలం గాణ ప్రభుత్వాన్ని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రా నికి విద్యుత్ సరఫరా కోసం ఛత్తీస్‌ఘడ్ నుండి కేం ద్రమే నిధులు సమకూర్చిందని, నిరంతర విద్యుత్ సరఫరా తెలంగాణరాష్ట్రంతోపాటు దేశంలోని మిగి తా రాష్ట్రాలకు కృషి చేసిన ఘనత బిజేపిదే అని, మోదీ చేస్తున్న సుపరిపాలనను ప్రజలు గమనిస్తు న్నారని, అవినీతి రహిత దేశంగా మారడానికి ప్రజ లు సహకరించి అధికారం అప్పజెప్పుతున్నారని లక్ష్మణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ మానవ హక్కుల రాష్ట్ర కన్వీనర్ కప్పర ప్రసాద్‌రావు, ఓబిసిసెల్ రాష్ట్ర నాయకులు ఆకుల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు పేర్ల శ్రీనివాస్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్లు రామిరెడ్డి, బింగి స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రోల్ల నియామకం దళితులకు గొప్ప గౌరవం

- కమిషన్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన దళిత సంఘాలు


మాట్లాడుతున్న జిల్లాపరిషత్ వైస్ ఛైర్మన్ రాగుల సారయ్య

సిద్దిపేట టౌన్, జనవరి 6, మనం న్యూస్ః దళితుల పక్షపాతి, దళితుల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రభుత్వం తెరాస ప్రభుత్వం అని, అందుకు ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఏర్పాటు చేయడమే నిదర్శనమని జిల్లాపరిషత్ వైస్ ఛైర్మన్ రాగుల సారయ్య, కౌన్సిలర్లు గ్యాదరి రవి, సాకి ఆనంద్‌లు అన్నారు. శనివారంనాడు మంత్రి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఏర్పాటు చేసి సిద్దిపేట బిడ్డకు అవకాశం ఇవ్వడం పట్ల సిదిపేట గడ్డ దళితులకు గౌరవం పెంచిన సీఎం కేసీఆర్‌కు, మంత్రి హరీష్‌రావుకు సిద్దిపేట దళిత సంఘాలు రుణపడి ఉంటాయన్నారు. ఓ దళిత బిడ్డ, చదువుకున్న వ్యక్తి అయిన ఎర్రోల్ల శ్రీను పార్టీ స్థాపన నుండి విద్యార్థి ఉద్యమాన్ని, విద్యార్థి సంఘాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఈ రోజు చైర్మన్ అయ్యేంత స్థాయికి ఎదిగాడని కొనియాడారు. వెన్నంటి ఉన్న వ్యక్తులకు, పార్టీని నమ్ముకొని పనిచేసే వ్యక్తులకు గుర్తింపు ఎప్పటికైనా ఉంటుంది అనడానికి ఇదే నిదర్శనమన్నారు. దళితులకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు అందించడంలో ఎర్రోల్ల శ్రీనివాస్ కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ పదవి యావత్ తెలంగాణ ప్రజలకు దక్కిన పదవి అని, సిద్దిపేటకు దక్కడం ఎంతో గర్వంగా ఉందని, ఇంత గొప్ప అవకాశాన్ని ఇచ్చిన సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు యావత్ దళితుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకుడు భీమసేన, టీఆర్ఎస్‌వి జిల్లా సమన్వయకర్త మేర్గ మహేష్, జిల్లా గిరిజన సంక్షేమ అధ్యక్షుడు బిక్షు నాయక్, కోటిలింగాల దేవాలయ డైరెక్టర్ రాగుల చంద్రం, బత్తుల శ్రీనివాస్, పెర్క బాబు, రమాకాంత్, శశి తదితరులు పాల్గొన్నారు.

10న పద్మశాలి సంఘం ఎన్నికలు

- తప్పుడు ప్రకటనలు నమ్మవద్దు
- జిల్లా పద్మశాలి సంఘం కన్వీనర్ గోనె బాల్‌నారాయణ



సిద్దిపేట టౌన్, జనవరి 6, మనం న్యూస్ః సిద్దిపేట జిల్లా పద్మశాలి సంఘం ఎన్నికలను ఈనెల 10వ తేదిన జరుపనున్నట్లు సిద్దిపేట జిల్లా పద్మశాలి సంఘం కన్వీనర్ గోనె బాల్‌నారాయణ తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్న కన్వీనర్‌గా ఎన్నికల తేదీని ప్రకటించకుండా సిద్దిపేట జిల్లా పద్మశాలి సంఘం కమిటీని ప్రకటించడం సరైంది కాదని, ప్రెస్ మీట్ పెట్టి రెండు రోజులకే కమిటీని ఏర్పాటు చేయడమన్నది సరైన పద్ధతి కాదని, ఇది ప్రజాస్వామ్య పద్ధతిగా లేదని, ఆ రకంగా జిల్లా పద్మశాలి కమిటీని ప్రకటించ డాన్ని తిరస్కరిస్తున్నామన్నారు. పద్మశాలి జి ల్లా కమిటీ ఎన్నికలు అన్ని మండలాల వారితో కలిసి ప్రకటించాలని డిమాండ్ చేశారు. నేడు జరుగబోయే సమావేశంలో జిల్లా కమిటీని ప్రకటన చేస్తే ఆ కమిటీ అధికారికంగా చెల్లదని, దానిని ఖండిస్తున్నామని ప్రకటించారు. అధికారికంగా ఎన్నికలు జరపడానికి తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మ్యాడం బాబు రావు ఈనెల 10వ తేదిన అధికారికంగా లెటర్ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సమాజం అధ్యక్షుడు కాముని రాజేశం, నాయకులు గోనె కృష్ణహరి, పాశికంటి మల్లేశం, లక్ష్మినారాయణ, మల్లయ్య, వెంకటరాజం, బాబు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్ల ప్రారంభం



సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న డిసిసిబి ఛైర్మన్

కొండపాక, జనవరి 6, మనం న్యూస్ః మండల కేంద్రమైన కొండపాకలో సిసి రోడ్ల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి డిసిసిబి ఛైర్మన్ ప్రారంభించారు. కొండపాకలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్లకు శనివారంనాడు డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ ఏర్పుల భూలక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలతోపాటు నాయకులు అనంతుల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపసభాపతి జన్మదిన వేడుకలు



కేకు కట్ చేస్తున్న దృశ్యం

జగదేవ్‌పూర్, జనవరి 6, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల పరిధిలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో టీఆర్ఎస్ యూత్ విభాగం జిల్లా నాయకులు సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోజున ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం యూత్ జిల్లా నాయకులు సంతోష్‌రెడ్డి మాటాడుతూ ఆమె ఇలాంటి పుట్టిన రోజు పండుగలు మరెన్నో జరపుకోవాలని, కలకాలం సుఖసంతోషాలతో గడపాలని ప్రార్థిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. అంతకుముందు మండలంలోని దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి ఎంబరి రామచంద్రం, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుండా రంగారెడ్డి, స్థానిక సర్పంచ్ కర్ణాకర్, పలు గ్రామాల సర్పంచ్‌లు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీ కొని ఒకరి మృతి



ప్రమాదంలో మృతిచెందిన రాములు

చేర్యాల, జనవరి 6, మనం న్యూస్ః లింగంపల్లి నుండి చుంచనకోట మీదుగా బైక్‌పై ఇద్దరు చేర్యాల వైపు వస్తుండగా వెనకనుండి వచ్చిన ట్రాక్టర్ ఢీ కొట్టడంతో బండి రాములు(45) అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన శనివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన బండ రాములు, పుట్ట రమేష్‌లు ద్విచక్ర వాహనంపై చేర్యాలకు వెళ్తున్న క్రమంలో వెనకాల నుండి ట్రాక్టర్ వచ్చి మందపల్లి క్రాస్ రోడ్ వద్ద బైక్‌ను ఢీ కొంది. దీంతో బైక్ వెనక కూర్చున్న బండి రాములు అక్కడికక్కడే మృతి చెందగా, బైక్ నడిపిన పుట్ట రమేష్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే రమేష్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. మృతునికి భార్య, ఒక కూతురు ఉన్నారు. ఢీ కొట్టిన ట్రాక్టర్ చుంచనకోటకు చెందిన చాంద్‌మియాగా తెలిసింది. ట్రాక్టర్ డ్రైవర్, యజమానిపై చర్యలు తీసుకొని ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

అభివృద్ధిలో కాదు ఆత్మహత్యల్లో ముందుంచారు

• పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్‌వర్మ



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌వర్మ



సాయికుమార్‌ను శాలువాతో సన్మానిస్తున్న పట్టణ కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేట టౌన్, జనవరి 6, మనం న్యూస్ః తెలంగాణ వస్తే బతుకులు మారుతాయని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి గద్దెనెక్కి నేడు అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే వారిని ప్రభుత్వం పరామర్శించిన పాపానన పోలేదని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్‌వర్మ అన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఎస్సీ సెల్ డివిజన్ నూతన కన్వీనర్‌గా ఎన్నికైన సాయికుమార్‌కు నియామకపత్రాన్ని అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బిడ్డలను పొట్టన పెట్టుకుంటున్న ఘనత జాతీయ స్థాయిలో బిజేపికి, రాష్ట్ర స్థాయిలో టీఆర్ఎస్‌కు మాత్రమే దక్కుతుందని విమర్శించారు. ఇసుక మాఫియాను ప్రోత్సహిస్తూ కామారెడ్డిలో ప్రభుత్వ ఉద్యోగి హత్యకాబడడానికి కారణం టీఆర్ఎస్ నాయకులు అని ఆరోపించారు. తెలంగాణను దేశంలోనే నెంబర్ 1 చేస్తానని చెప్పి సిద్దిపేట జిల్లాను తెలంగాణలో ఆత్మహత్యల్లో మొదటి స్థానానికి తీసుకువచ్చారని, ఈ మధ్య జరిగిన అక్కన్నపేటలోని సామూహిక ఆత్మహత్య తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. అంత జరిగినా నామమాత్రంగా ఎక్స్‌గ్రేషియా ప్రకటించి చేతులు దులుపుకుంటున్నారు తప్ప వారి ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకొని మరెవరు ఆత్మహత్యలు చేసుకోకుండా ధైర్యం చెప్పడం లేదని విమర్శించారు. 4 సంవత్సరాల నుండి తప్పుదోవ పట్టిస్తున్న కేసీఆర్ డబ్బులతో కాలం వెల్లదీస్తున్నారని, గుజరాత్‌లో బిజేపి గెలిచినా నైతికంగా కాంగ్రెస్‌దే విజయమని, రాహుల్‌గాంధీ నేతృత్వంలో 2019లో దొరల పాలనకు అంతం పలుకుతూ విజయం సాధిసామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు గంప మహేందర్, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దేవులపల్లి యాదగిరి, ఎన్ఎస్‌యుఐ నాయకులు దాసరి రాజు, కాంగ్రెస్ నాయకులు షాబొద్దీన్, మైనార్టీ నాయకులు కలీమొద్దీన్, వహీద్ ఖాన్, పిఆర్ఓ అత్తు ఇమామ్, జంగిటి శ్రీనివాస్, తాళ్ళపల్లి సాయి ఉన్నారు.

వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు

సిద్దిపేట టౌన్, జనవరి 6, మనం న్యూస్ః సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈనెల 11వ తేదిన గురువారంనాడు సాయంత్రం 3 గంటల నుండి 4 గంటల వరకు వైశ్యభవన్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు తడక జగదీశ్వర్‌గుప్త తెలిపారు. శనివారం జిల్లా కార్యా లయంలో ఆయన మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ప్రపంచానికి చాటి చెప్పడానికే ముగ్గుల పోటీలు జరుపుతున్నట్లు తెలిపారు. వైశ్యభవన్‌లో నిర్వహించే ముగ్గుల పోటీలకు వచ్చే మహిళలు రంగులతోపాటు మరొకరిని తమకు సహాయంగా తమవెంటతీసుకురావాలని సూచించారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా బీరువా లేదా రూ. 5000 నగదు, రెండవ బహుమతిగా డ్రెస్సింగ్ టేబుల్ లేదా రూ. 3 వేల నగదు, మూడవ బహుమతిగా నాన్‌స్టిక్‌పైగాన్ లేదా రూ. 2500 నగదు బహుమతి, అంతేకాకుండా మరెన్నో కన్సోలేషన్ బహుమతులు ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికి ఇస్తామన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొనే మహిళలు ముందుగా పేర్లను రిజిష్టర్ చేసుకోవడానికి రుచీస్ బిర్యాని సెంటర్ ఎదురుగా ఉన్న శివసాయి ఇంటర్‌నెట్‌లో సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు 98481 92125, 89858 92920, 90307 84390లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు దుర్గా ప్రసాద్, తిరుపతి ఉన్నారు.

హమాలీ కార్మికుల కూలీ రేట్లను పెంచాలి



సమావేశంలో మాట్లాడుతున్నన కిష్టాపురం లక్ష్మన్

సిద్దిపేట టౌన్, జనవరి 6, మనం న్యూస్ః సిద్దిపేట పట్టణంలో దాదాపు 600 మంది హమాలీ కార్మికులు ఉన్నారని, రోజంతా పనిచేస్తున్నా వారికి సరిపడా కూలీ దొరకడం లేదని, ప్రభుత్వం నుండి ఎలాంటి సుదుపాయాలు అందడం లేదని సిద్దిపేట జిల్లా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సిరాజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టాపురం లక్ష్మణ్‌లు అన్నారు. శనివారం హమాలీ కార్మికుల కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ పట్టణంలోని ఫర్టిలైజర్స్, మార్బుల్స్, ట్రాన్స్‌పోర్టు, ఐరన్‌డిపోలు తదితర రంగాల్లో హమాలీ కార్మికులు పనిచేస్తున్నారని, వారి కూలీరేట్ల గడువు తేది పోయిన సంవత్సరంతోనే పూర్తయినందున సంబంధిత యజమానులకు నోటీసులు ఇచ్చామని, కానీ ఇప్పటి వరకు యజమానుల నుండి ఎలాంటి సమాధానం రాలేదని, సమాధానం రానందున హమాలీ కార్మికులు ఒకరోజు సమ్మె జరిపి తమ నిరసనను తెలపాలని పిలుపునిచ్చారు. ఈనెల 10వ తేదిన తమతమ సంస్థలలో పని మానివేసి భారీ ఊరేగింపు సభ జరుపుకుందామని పిలుపునిచ్చారు. అన్ని రంగాల హమాలీ కార్మికులు ఈ ఊరేగింపు సభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పి. రాజయ్య, పి. దుర్గయ్య, జి. యాదయ్య, మల్లేశం, కె. చంద్రం, డి. బాలయ్య, శివయ్య, రాములు, ఎల్లయ్య, అశోక్‌లు పాల్గొన్నారు.

మండలానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లేడు



మట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కొండపాక, జనవరి 6, మనం న్యూస్ః కొండపాక మండలానికి నేనే అధ్యక్షున్ని అని చెప్పుకుంటూ ఓ వర్గం వారు ప్రచారం చేసుకుంటున్నారని, సీనియర్ కార్యకర్తలను విస్మరిస్తూ నేనే అధ్యక్షున్ని అని చెప్పుకోవడం విడ్డూరమని సీనియర్ నాయకుడు ఆరెపల్లి మహదేవ్ ఆరోపించారు. అధిష్టానం మండలానికి అధ్యక్షుడిని నియమించనప్పటికీ అధ్యక్షుడినని ప్రచారం చేసుకోవడం సిగుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ కార్యకర్తలుగా పనిచేస్తున్న కార్యకర్తలకు ఎలాంటి పిలుపు లే కుండా కార్యక్రమాలు నిర్వహించడం సబబు కాద న్నారు. ఈ కార్యక్రమంలో పలువురు దుద్దెడకు చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

స్కీం వర్కర్ల దేశ వ్యాప సమ్మెను విజయవంతం చేయాలి

- **2018-19 సంవ్సరానికి బడ్జెట్‌లో ఐసీడీఎస్‌కు సరిపడా నిధులు కేటాయించాలి**
- **కనీస వేతనం రూ. 18వేలు ఇవ్వాలి, పెన్షన్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలి**



(సిఐటియు) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సంగారెడ్డి, జనవరి 6, మనం న్యూస్ః ఈనెల 17న కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే స్కీం వర్కర్ల దేశ వ్యాపిత సమ్మెను విజయవంతం చేయాలని, 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరేన్స్ సిఫారులసుల ప్రకారం స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, 2018-19 సంవ్సరానికి బడ్జెట్‌లో ఐసిడిఎస్‌కు సరిపడా నిధులు కేటాయించాలి, కనీస వెతనం రూ. 18వేలు ఇవ్వాలి, పెన్షన్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ (టీచర్) అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఐసిడిఎస్ సూపరిడెంట్ నూస్రత్ అలీ కి వినతిప్రతం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గౌవర అధ్యక్షులు కె. రాజయ్య, నర్సింహరెడ్డి, మంగ, అరుణ, నాగేష్‌లు తదితరులు కలిసి నూస్రత్ అలీ కి వినతిప్రతం ఇవ్వడం జరిగింది. ఈనెల 17వ తేదిన జరిగే కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే స్కీం వర్కర్ల దేశ వ్యాపిత సమ్మెలో ఐడియక్ట్ సెక్షన్ 22/1 ప్రకారం సంగారెడ్డి జిల్లాలోని అంగ్‌వాడీ ఉద్యోగులంతా పాల్గొంటారని తెలియస్తున్న ఈ వినతి పత్రాంలో విజ్ఞప్తి చేయడం జరిగింది. గర్భిణీ బాలంతలు, 0-6 సంవత్సరాల పిల్లలు, పేద ప్రజలకు సేవలందించడంలో కీలక పాత్ర పోషిస్తున ఐసిడిఎస్ తదితర స్కీంలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడంతో పాటు మరింత నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతున్నది. బడ్జెట్‌ను తగ్గించడం, కేంద్ర పెట్టే ఖర్చు 60 మాత్రమే అంటున్నారు. కావున 2018 జనవరి 17న స్కీం వర్కర్ల దేశ వ్యాపిత సమ్మె చేయాలని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ఈ నిర్ణయం తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ (టీచర్స్) అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అంగీకరిస్తున్నది. సంగారెడ్డి జిల్లాలోని అంగన్‌వాడీ ఉద్యోగులంగా జనవరి 17న సమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొని సమ్మె విజయవంత చేయాలని వారు కోరారు.

విధ్యార్థులను కూలీలుగా మార్చిన బడి పంతుల్లు

- **టేక్మాల్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పని తీరుకు నిదర్శనం**



అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనం



ట్రాక్టర్‌పై ఫర్నిచర్‌ను తరలిస్తున్న విద్యార్థులు



విధ్యార్థులతో పర్నిచర్‌ను మోయిస్తున్న ఉపాధ్యాయులు

టేక్మాల్ , జనవరి 6 , మనం న్యూస్ ః ప్రభుత్వం విధ్యార్థుల భవిష్యత్తుకు బంగారు భాటలు వేయాలని కోట్ల రూపాయలను విధ్యార్థుల చదువుకు ఖర్చు పెడుతుంది.బడి బయటి పిల్లలు చదువుకునేలా , బాలకార్మికులుగా ఒక్కరు కూడా ఉండకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తరుణంలో మండల కేంద్రమైన టేక్మాల్ ఆదర్శ పాఠశాలలో చదువుకుంటున్న విధ్యార్థులతో పనులు చేయించడమే ఇందుకు నిదర్శనం. ట్రాక్టర్‌పై ఫర్నిచర్‌ను తరలించే సమయంలో విధ్యార్థులు ఫర్నిచర్‌పై కూర్చుని వెళ్తున్న దృశ్యం మనం దినపత్రిక కెమెరాకు చిక్కింది.టేక్మాల్ శివారులో ఆదర్శ పాఠశాల నూతన భవనాన్ని నిర్మించారు.అధికారుల అలసత్వమో ..? పాలకుల నిర్లక్ష్యమో కాని ఆ భవనం మాత్రం అసంపూర్తిగా ఉంది.ఆదర్శ పాఠశాల ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత భవనంలో ఇరుకు గదుల మద్య కొనసాగుతుంది.పాత భవనం నుండి కొత్త భవనంలోకి మార్చాలనే ఉద్దేశంతో ప్రిన్సిపాల్ ఫర్నిచర్‌ను విధ్యార్థుల చేత మోయించి ట్రాక్టర్‌పై తరలించారు.పరీక్షలు దగ్గరపడుతున్న సమయంలో 9 , 10 తరగతి , ఇంటర్ విధ్యార్థులతో కూలీలు చేయాల్సిన పనిని విధ్యార్థుల చేత చేయించడం విడ్డురంగా ఉంది.విద్యార్థులు ఫర్నిచర్ తరలిస్తున్న సమయంలో ఎమైనా అనుకోని సంఘటనలు జరిగితే ఎవరు భాద్యత వహిస్తారని చదువుకోవాల్సిన విద్యార్థులతో పనులు చేయించడం ఎంత వరకు సమంజసమని విధ్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.కూలీలతో చేయించే పనులను విధ్యార్థులతో చేయిస్తు వారిని ఇబ్బందులకు గురి చేయడం ఉపాధ్యాయులకు తగదని ఆరోపించారు.

రేషన్ షాపుల్లో వృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి

- **స్పందించిన తహసీల్దార్ శ్రీనివాస్**



వృద్ధుడికి బియ్యం అందజేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

కోహెడ, జనవరి 6, మనం న్యూస్ః తెలంగాణ ప్రభుత్వం రేషన్ షాపుల్లో బయోమెట్రిక్ విధానంలో రేషన్ సరుకులు పంపిణీ చేస్తుండడంతో మండలంలోని రాంచంద్రాపూర్ గ్రామానికి చెందిన వృద్ధుడు బాణాల వెంకటయ్య వేలిముద్రలు ఈ - పాస్ ద్వారా నమోదు కాకపోవడంతో సోషల్ మీడియాలో చూసి స్పందించిన బిజేపి నాయకులు వృద్ధునికి బియ్యం అందజేసిన విషయము విధితమే. కాగా ఈ విషయాన్ని పత్రికల్లో చూసిన తహశీల్దార్ కెఎస్.శ్రీనివాస్ స్పందించి వృద్ధుడు బాణాల వెంకటయ్యకు 35 కిలోల బియ్యం అందజేశారు.వృద్ధుడికి ప్రభుత్వం నుండి ప్రతి నెల 35 కిలోల బియ్యం అందే విధంగా చర్యలు చేపడుతామని ఆయన తెలిపారు.మండలంలో ఎవరికైనా రేషన్ షాపుల్లోని ఈ-పాస్ యంత్రంలో వేలిముద్రలు నమోదుకాకపోతే తహశీల్దార్ కార్యలయానికి వస్తే సమస్యను పరిష్కారిస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ లాస్య శ్రీ, రాంచంద్రాపూర్ గ్రామ ఉపసర్పంచ్ బొలుమల్ల ఆంజనేయులు,బిజేపి మండల ఆర్టీఐ సెల్ కన్వీనర్ గుగ్గిళ్ళ శ్రీనివాస్,దామోదర్ గౌడ్,తదితరులున్నారు.

వెల్దుర్తి , శెట్టిపల్లిలో యూనిట్ 1 - 2 సేవా కార్యక్రమాలు



శెట్టిపల్లిలో ర్యాలీనిర్వహిస్తున్న విధ్యార్థులు



వెల్దుర్తిలో రోడ్లు శుభ్రం చేస్తున్న విధ్యార్థులు

వెల్దుర్తి , జనవరి 6 , మనం న్యూస్ ః మండల కేంద్రమైన వెల్దుర్తిలో , శెట్టిపల్లి గ్రామాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల తరుపున ఎస్ఎస్ఎస్ యూనిట్ 1-2 సేవా కార్యక్రమాలు శనివారం నుండి మొదలయ్యాయి.శనివారం నుండి మొదలై శుక్రవారం వరకు శీతల శిభిరాలు ఉంటాయని వెల్దుర్తి యూనిట్ 1 పోగ్రామ్ ఆఫిసర్ డాక్టర్ గోపి , యూనిట్2 శెట్టిపల్లి పోగ్రామ్ ఆఫిసర్ ఎస్.రాజేశ్వర్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.మొదటి రోజు ర్యాలి తీస్తు మరుగుదొడ్ల వినియోగం తెలుపుతు రోడ్లు శుభ్రం చేయడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు , గ్రామాల ప్రజలు , లెక్చరర్లు , విధ్యార్థులు పాల్గోన్నారు.

గొల్లపల్లిలో ఉచిత వైద్యశిబిరం



శిబిరంలో పాల్గొన్న వైద్యుల బృందం



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

జగదేవ్‌పూర్, జనవరి 6, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శనివారం రోజున డా. దీపాంజలి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. అనంతరం డా. దీపాంజలి మాట్లాడుతూ గ్రామంలో నివసిస్తున్న ప్రజలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పరీక్షించి మందులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ వైద్యశిభిరంలో సుమారుగా 150 మందికి పరీక్షించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో డా. అరుణ, డా. అన్నపూర్ణ, అజిన్, సంతోషి, గ్రామ సర్పంచ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పాపన్నపేటలో ఉప సభాపతి జన్మదిన వేడుకలు




పాపన్నపేట , జనవరి 6 , మనం న్యూస్ , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రియతమ నాయకురాలు తెలంగాణ ముద్దుబిడ్డ , రాష్ట్ర ఉపసభా పతి పద్మా దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి.ఎంపిపి పవిత్ర దుర్గయ్య అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలు అంబరాన్నంటాయి.కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు స్వీట్స్ పంపిణి చేసుకున్నారు.అనంతరం కస్తూర్బా గిరిజన గాంధీ బాలిక పాఠశాలలో కేక్ కట్ చేసి విధ్యార్థినిలకు స్వీట్స్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో గురుమూర్తి గౌడ్ , విష్ణు వర్ధన్ రెడ్డి , రాంరెడ్డి , కిష్టయ్య , బాబాగౌడ్ , ఉస్మాన్ , దుర్గయ్య తదితరులు పాల్గోన్నారు.

ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నిక



హత్నూర, జనవరి 6 (మనం న్యూస్)ః మండల పరిధిలోని తుర్కల ఖానాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎన్‌సీఎల్ సెక్కోలర్ పరిశ్రమలో ఎప్లాయిస్ యూనియన్ కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎస్. సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా ఎస్. రాములు, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్. బిక్షపతి, సహాయ కార్యదర్శిగా సీహెచ్. మల్లేశ్, కోశాధికారిగా టీ. భాస్కర్ల ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సుకై అంకిత భావంతో పనిచేస్తానని, ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజతలు తెలిపారు.

సత్తా చాటిన శ్రీవాణి విద్యార్థి



సిద్దిపేట, జనవరి 6, మనం న్యూస్ ప్రతినిధిః మైగురు అకాడమీ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ప్రతిభా పరీక్షల్లో సిద్దిపేటకు చెందిన శ్రీవాణి పాఠశాల విద్యార్థి సత్తా చాటాడు. గణితశాస్త్రం, సామాన్య శాస్త్రం ఒలంపియాడ్ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థి ఎల్. మహాజన్ రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకు సాధించాడు. పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచినందుకు గాను నిర్వాహకులు మహాజన్‌కు గోల్డ్‌మెడల్, మెమెంటో అందించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సత్యం మాట్లాడుతూ ఇదే స్పూర్తితో విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ మరిన్ని పోటీ పరీక్షల్లో సత్తా చాటాలన్నారు. ఒలంపియాడ్‌లో సత్తా చాటి పాఠశాల పేరును రాష్ట్ర స్థాయిలో నిలిపిన విద్యార్థి మహాజన్‌ను శ్రీవాణి స్కూల్ యాజమాన్య సభ్యులు రవిందర్‌రెడ్డి, శ్రీకాంత్, ప్రిన్సిపల్ కృపాకర్ ఉపాధ్యాయులు అభినందించారు.

ఇండ్ల దగ్గర వంటా వార్పు

సంగారెడ్డి, జనవరి 6, మనం న్యూస్ః ప్రజల డబ్బులతో ప్రగతి భవ న్ కట్టుకున్న వారికి పేదల దగ్గర 49 వేలు వసూ ల్ చే సుకొని 9 సంవ త్సరా లు అ యిన పట్టన గృహనిర్మా ణ లబ్ధి దారుల కు ఇండ ్ల కట్టివ్వడాని కిరాదా అని సంగా రెడ్డి పట్టణంలో పట్టణ గృహనిర్మాణ పథకం క్రిందా అసంపూర్తిగా నిర్మిం చిన ఇండ్ల దగ్గర శనివారం కబ్జ చేసుకుని వంటా వార్పు చేశారు. ఈ సందర్భంగా టి. మాస్ ఫోరం జిల్లా చైర్మన్ అనంతయ్య మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో దాదాపు 800లకు పైగా ఇండ్లు కట్టిస్తామని 216 మంది 49 వుల చొప్పున కట్టారు. నేటికి ఇండ్లు నిర్మిం చి ఇవ్వలేదు. కడతామని అసంపూర్తిగానే నిర్మించి అలానే వాదిలేయడం జరిగిందని వారు ఆవేధన వ్యాక్తం చేశారు.



వంటా వర్పూ కార్యక్రమం నిర్వహిస్తున్న లబ్ధిదారులు

కన్నుల పండువగా గోదా రంగనాథస్వామి కల్యాణోత్సవం



కళ్యాణోత్సవ దృశ్యాలు





సిద్దిపేట, జనవరి 06, మనం న్యూస్ ప్రతినిధిః గోదా రంగనాథస్వామి కళ్యాణమహోత్సవం శనివారం నాడు కన్నులపండుగగా జరిగింది. సిద్దిపేటలోని గణేష్‌నగర్ శ్రీ ప్రసన్నాంజనేయస్వామి చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం, రాత్రి వేళలో జరిగిన అయ్యప్పస్వామి పడి పూజా మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మద్యాహ్నం 12 గంటలకు కళ్యాణోత్సవం, అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటల నుండి అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు చిలకమర్రి వెంకటరమణాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రంగనాథకళ్యాణోత్సవం సందర్భంగా భక్తులు స్వామివారికి ఓడిబియ్యం సమర్పించారు. ప్రతి యేడు నిర్వహించే కార్యక్రమం కన్నా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావటంతో గణేష్‌నగర్‌లోని స్వామి వారి ఆలయం భక్తులతో, అయ్యప్పస్వామి మాలాధారులతో కిటకిటలాడింది.

29వ వార్డులో మున్సిపల్ ఛైర్మన్ పర్యటన



భవనంను పరిశీలిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న దృశ్యం



స్థలం పరిశీలిస్తున్న దృశ్యం

సిద్దిపేట, జనవరి 6, మనం న్యూస్ ప్రతినిధిః వార్డు వాచ్‌లో భాగంగా శనివారంనాడు సిద్దిపేట మున్సిపల్ ఛైర్మన్ కడవేర్గు రాజనర్సు పట్ట ణం లోని29వ వార్డు ఇమాంబాద్‌లో పర్యటించారు. వార్డు కౌన్సిలర్ గురజాడ ఉమారాణి శ్రీనివాస్‌తో కలిసి ప్రతి గల్లీని పరిశీలిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇమాంబాద్‌లోని బిసి కాలనీలో మురుగునీరు వెళ్ళేందుకు సరైన మురుగుకాలువ లేకపోవడంతో వెనువెంటనే మురుగు కాలువల నిర్మాణ పనులను ప్రారంభించాలంటూ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గ్రామ చెరువు సమీపంలో యువకులు సాయంత్రం వేళలో ఆడుకునేందుకు అవసరమైన షెటిల్ కోర్టుకు విద్యుత్ దీపాలు అవసరం ఉన్నాయని కోరగా వెనువెంటనే విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలంటూ ఆదేశించారు. మరికొద్ది రోజుల్లో గ్రామంలోని సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ యన వెంట గ్రామ మాజీ సర్పంచ్ జక్కుల రాజ య్య, టీఆర్ఎస్‌గ్రామ కమిటీ అధ్యక్షులు మేడిశెట్టి సురేందర్, నాయకులు దాసారం రాజయ్య, గ్రామ ప్రజలు బీమరి లింగం, ఉప్పెన గౌరీ శంకర్, అధికా రులు లక్ష్మణ్, రంజిత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

–మోడల్ రైతు బజార్ నిర్మాణ పనుల పరిశీలన

ఈనెల 9వ తేదిన అన్ని హంగులో మెదక్ రోడ్డులో నిర్మించిన మోడల్ రైతు బజార్‌ను రాష్ట్ర మంత్రి హరీష్‌రావు ప్రారంభిస్తారని, మిగిలిన చిన్నచిన్న ఏర్పాట్లను వెనువెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

శనివారంనాడు మోడల్ రైతు బజార్ తుది దశ పనులను పరిశీలించి పనులు వేగంగా సాగుతుం డడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈయన వెంట మార్కెటింగ్ శాఖ అధికారులు ఆకుల మహేందర్, పరమేశ్వర్, సెక్రటరీ శ్రీనివాస్‌లు ఉన్నారు.

భూములు కోల్పోతున్న రైతులకు చట్ట ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలి

- **టి. మాస్**

సంగారెడ్డి, మండలంలోని ఫసల్‌వాది, మామిడిపల్లి గ్రామల్లో నుండి నాందేడ్ ఆకోలా జాతీయ రహదారి విస్తరణకు రైతుల భూములు,తండా ప్రజలు ఇండ్లు కొల్పోతున్నారు. వారిని ఆదుకోవాలని టి. మాస్ జిల్లా నాయకులు జి. సాయిలు డిమాండ్ చేశారు. ఆయా గ్రామాల్లో రైతులతో మాట్లడారు. టి. మాస్ జిల్లా నాయకులు జి. సాయిలు మాట్లాడుతూ సంగారెడ్డి బైపాస్ నుండి నాందేడ్ ఆకోలా జాతీయ రహదారిపనుల్లో మామిడిపల్లి, ఫసల్‌వాది, తండల రైతుల భూములు కొల్పోతున్నారని, రెండు పంటలు పండించే భూముల్లో పోవడములో రైతులకు తీవ్ర నష్టం జరగుతుందని అన్నారు. 2013 భూసేకరణ చట్టాప్రకారం నష్టపరిహారం మార్కెట్ రేసు ధరకు నాల్గురేట్లు ఆధానంగా చెల్లించి రైతులను ఆరుకోవాలని లేనిచో రైతులకు అండగా ఉంటామని రైతుల పక్షణ పోరాటం తప్పదన్నారు. రహదారిలో పేదలు, దళితులు, గిరిజనుల భూములు ఎక్కువగా కోల్పోతున్నారని తెలిపారు. ఫసల్‌వాది తండలో ఇండ్లు కూడ కోల్పోతున్నారని డిమాండ్ చేశారు. నష్టపరిహారం చెల్లించకుండా తుతూ మంత్రంగా చెల్లించి చేతులు దులుపుకోనే ప్రయత్నాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయవద్దని 2013 చట్టాప్రకారమే చెల్లించాలని డిమాండ్ చేశారు. బలవంతులుగా భూములు తీసుకతోవద్దని, రైతులు ఇష్ట ప్రకారమే సేకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టి. మాస్ నాయకులు బి. శ్రీనివాస్, పి. నరేందర్, పి. గోపాల్, కె, నాగేష్, హెచ్. క్రిష్ణ, బి. రాంచందర్, ప్రకాష్, రవి, మధు రైతులు తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల లేకుండా ఇండ్లు నిర్మిస్తే చర్యలు

– పాత లేఅవుట్లలో ప్లాట్లు కొన్న వారి సంగతేంటి

– కాళ్లకుంట కాలనీలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన



సిద్ధిపేట, జనవరి 06, మనం న్యూస్ప్రతినిధిః– పురపాలక సంఘం అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణాలను చేపట్టవద్దని జిల్లా కలెక్టర్ వెంకట్రాంరెడ్డి హెచ్చరించారు. ఎవరైనా అనుమతులు లేకుండాఇండ్ల నిర్మాణాలను చేపడితే వెంటనే చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శనివారం నాడు జిల్లా కలెక్టర్ ప్రశాంత్నగర్లోని 27వ వార్డు కాళ్లకుంట కాలనీలో ఆకస్మికంగా పర్యటించి అక్కడ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటి అభివృద్ధికి అనేక నిధులు విడుదల చేస్తున్నందున నిధులు సక్రమంగా అందుతున్నాయా, అర్హులకే అందుతున్నాయా అన్న వివరాలను ఆరా తీయాలంటూ జిల్లా పంచాయితీ అధికారికి సూచించారు. పాత లే అవుట్ల ప్రకారమే ఫార్మాట్ తయారు చేసి నివేదిక అందించాలని డీపీఓ, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. గతంలో నిర్మించిన ఇండ్లకు కూడా తప్పనిసరిగా మున్సిపల్ అనుమతులు పొందాలని, ఇండ్లకు సంబంధించిన పత్రాలు ఉన్నాయా లేవా అని ఆరా తీశారు. అధికారులు ప్రజలతో సమన్వయంతో పనిచేయాలని, ప్రజల సహాయసహాకారాలతో సర్వేలు చేయాలన్నారు.



ఈ కార్యక్రమంలో జేసీ పద్మాకర్, ఇరిగేషన్ ఈఈ రవీందర్రెడ్డి, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ,ఎంపీడీఓ సమ్మిరెడ్డి, ఏపీఓ నర్సింగరావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

15లోపు నేరస్తుల సమగ్ర వివరాలు కమిషనరేట్కు పంపాలి



సమావేశంలో మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్

సిద్ధిపేట, జనవరి 6, మనం న్యూస్ ప్రతినిధిః కమీషనరేట్ పరిధిలో ఉన్న సకల నేరస్థుల సమగ్ర సర్వే డేటా ద్వారా నేరస్థుల పూర్తి వివరాలు ఈనెల 115వ తేది లోపు కమీషనరేట్కు డేటా పంపాలని పోలీస్ కమీషనర్ శివకుమార్ అన్నారు. శనివారం సిద్దిపేట కమీషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులందరికి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిపి ఆదేశాల మేరకు నేరస్థుల సమగ్ర సర్వే డేటాను కమీషనరేట్కు పంపాలని టిఎస్కాప్ మొబైల్ యాప్కు సంబంధించిన వివరాలను పంపాలని పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఆఫీసర్లో, ఏసిపి ఆఫీస్లో మేంటెనెన్స్ గురించి బడ్జెట్ పూర్తి వివరాలు కమీషనరేట్కు పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు ప్రభాకర్, నర్సింహారెడ్డి, సిద్దిపేట ఏసిపి రామేశ్వర్, ఏఓ ఈశ్వర్, సూపరిండెంట్లు రామారావు, వెంకటేశం, ఎస్బి ఇన్స్పెక్టర్ దయాకర్రెడ్డి, సిసిఎస్బి ఎస్సై ముఖిద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న దృశ్యం

–ఆత్మహత్య చేసుకొని చనిపోయిన కుకునూరుపల్లి ఎస్సై ప్రభాకర్రెడ్డి కుటుంబానికి ప్రభుత్వ పరంగా రావాల్సిన భద్రత, గ్రూప్ ఇన్సూరెన్స్, లీవ్ ఎన్కాష్మెంట్స్, ఇతర అలవెన్స్లు కలిపి మొత్తంగా రూ. 11 లక్షలు ఇవ్వాల్సి ఉండగా గతంలోనే రూ. 3 లక్షల చెక్కు అతడి భార్యకు అందజేసామని, అందులోభాగంగానే ఈ రోజు కమీషనరేట్ కార్యాలయంలో రూ. 8 లక్షల చెక్కును అతని భార్య రచనకు అందజేశామని పోలీస్ కమీషనర్ శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభాకర్రెడ్డి భార్య ఉద్యోగం గురించి కలెక్టర్కు నివేదికపంపినట్లు తెలిపారు. అతి త్వరలోనే ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని, ఏ సమస్య ఉన్నా నేరుగా వచ్చి తనను కలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఈశ్వర్, సూపరిండెంట్లు రామారావు, వెంకటేశం పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఖేడ్ వ్యాపారస్తులు

నారాయణఖేడ్, జనవరి6, మనం న్యూస్ః వారాంతపు సంతను యధావిధిగా కొనసాగించాలంటూ, ఆర్టీసీ బస్సులను రాజీవ్చౌరస్తా వరకు రప్పించాలంటూ ఖేడ్కు చెందిన పలువురు వ్యాపారస్తులు శనివారం మార్కెటింగ్శాఖ మంత్రి తన్నీరు హరీష్రావును హైదరాబాద్లోని మినిష్టర్ క్వార్టర్స్లోకలిశారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బీబీపాటిల్, మార్కెట్కమిటీ చైర్మన్ బిడెకన్నె హన్మంతు, మైనారిటీ నాయకులు మోహిద్ఖాన్ల ఆధ్వర్యంలో మంత్రిని కలిసి సమస్యలను వివరించారు. వారాంతపు సంత తొలగించడం వల్ల వ్యాపారస్తులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఆర్టీసీ బస్సులను కొత్త బస్టాండ్ నుంచి తరలించడం వల్ల బస్సులలో ప్రయాణించేందుకు ఇతర ప్రాంతాల నుంచి రాజీవ్చౌరస్తాకు వచ్చే ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గతంలోలాగానే కొనసాగించాలంటూ విన్నవించారు. అందుకు స్పందించిన మంత్రి ఎమ్మెల్యే భూపాల్రెడ్డి, ఆర్టీసీ అధికారులతో సంప్రదించి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు మంత్రి హరీష్రావుకు వ్యాపారస్తులు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



హైదరాబాద్లో మంత్రికి పుష్పగుచ్ఛం ఇచ్చి సమస్యలు వివరిస్తున్న వ్యాపారస్తుల

'గీతం'లోఘనంగా వీడ్కోలు సభ





పటాన్ చెరు న్యూస్ (06 మనం న్యూస్)09 : పటాన్ చెరు పరిధిలోని గీతం విశ్వవిద్యాలయంలో 2016– 18 బ్యాచ్కు చెందిన ఎంబిఏ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ వైస్ చాన్సులర్ ప్రొఫెసర్ ఎన్. శివప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతర అధ్యయనం, పనివిలువను పాటించడం, సంస్థ ప్రతిష్టను పెంచడం వంటివి మేనేజర్లుగా రాణించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు. గీతంలో అధ్యాపకులు అందించిన శిక్షణతో, బయటకు వెళుతున్న విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాక్షించారు. అనంతరం విద్యార్థులు డ్యాన్సులు వేస్తూ, గీతాలు ఆలపిస్తూ ఎంతో సంతోషంగా గడిపారు. తమ సీనిర్లకు జూనియర్లు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గీతం బిజినెస్ స్కూల్ డైరక్టర్ ప్రొఫెసర్ లక్ష్మణ్ కుమార్, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

రాజకీయ జన్మనిచ్చింది కేసీఆర్



ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం



కేక్ కట్ చేస్తున్న దృశ్యం



పాపన్నపేట , జనవరి 6 , మనం న్యూస్ , తెల ంగాణ ప్రజలకు సేవ చేయడం వలన జన్మ దన్యమైందని తెలంగాణ రాష్ట్ర ఉప సభాపతి పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు.జన్మనిచ్చింది తల్లిదండ్రులైతే రాజకీయంగా జన్మనిచ్చింది రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అని అన్నారు.తెలంగాణ ముద్దు బిడ్డ , జనహృదయ నేత ఉప సభాపతి జన్మదిన వేడుకలు ఏడుపాయలలో శనివారం ఘనంగా జరిగాయి.జన్మదినాన్ని పురస్కరించుకుని పద్మా దేవేందర్ రెడ్డి ఏడుపాయలను సందర్శించారు.అనంతరం వన దుర్గ భవాని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.పద్మా దేవేందర్ రెడ్డి దంపతులను ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం దంపతులను ఆలయ కమిటి చైర్మన్ విష్ణు వర్దన్ రెడ్డి దంపతులు సన్మానించారు. ఏడుపాయలలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో ఆమే పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.మండల నాయకులకు , సర్పంచ్లకు , ఎంపిటిసిలకు కేక్ పంపిణి చేశారు.జన్మదినం సందర్భంగా ఎంపిపి పవిత్ర తో పాటు మండల నాయకులు డిప్యూటి స్పీకర్కు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆమే దుప్పట్లు పంపిణి చేశారు.ఈ సందర్బంగా డిప్యూటి స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోసం 15 ఏళ్ళు ఉద్యమం చేసిన అనంతరం తెలంగాణలో పుట్టిన రోజు జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.ప్రజల ఆకాంక్ష మెరకే పాలన జరుగుతుందని అన్నారు.మెదక్ నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ది చేశామని తెలిపారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ది కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ విష్ణు వర్దన్ రెడ్డి , ఎంపిపి పవిత్ర ,మున్సిపల్ చైర్మన్ మల్లి ఖార్జున్ గౌడ్ ,వైస్ చైర్మన్ రాగి అశోక్ , వైస్ ఎంపిపి విష్ణ వర్దన్ రెడ్డి , ఎయంసి వైస్ చైర్మన్ విష్ణు వర్దన్ రెడ్డి , ఆత్మ కమిటి వైస్ చైర్మన్ సాయి రెడ్డి , కోఆప్షన్ ఉస్మాన్ , బాబాగౌడ్ , దుర్గయ్య , దర్మకర్తలు , ఆలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.